20 పేజీలు సంపుటి 2 సంచిక 11 (16వ సం॥రం ప్రచురణ) (పక్ష పత్రిక) సెప్టెంబర్ 25 '71 60 పై
19

కాగడా

పత్రికల సమీక్షలమీద నాగభూషణం విసుర్లు
బంగారుతల్లికి కూడా కన్నతల్లి పరిస్థితేనట :
సరోజాదేవా? గీతాంజలా? హరనాధ్ సమస్య:
అయిదునిమిషాలు కారణంగా కొత్తతార గోడు
ప్రేమనగర్ నాతమ్ముడు విష్పాక్షిక సమీక్షలు



చర్చావేదిక

తప్పులెన్నువారు తమ తప్పు లెరుగరు!

మన తెలుగు సంగీత దర్శకులను విమర్శిస్తూ—'కాగడా'లో ప్రచురింపబడ్డ వ్యాసం చదివి, ఆశ్చర్యపోవాలిసి వచ్చింది. అందులో 'ఖైదీ కన్నయ్య' చిత్రానికి సంగీత దర్శకులు ఘంటసాల అని పొరపడిన రచయిత ఘంటసాల గురించి ఏదేదో వ్రాయడం జరిగింది. కాని 'ఖైదీకన్నయ్య' చిత్ర సంగీత దర్శకులు 'రాజన్-నాగేంద్ర' అని పాపం ఆ పాఠక రచయితకు తెనిసినట్లు లేదు. అలాగే, 'భలే మాస్టారు' చిత్రంలో అనుకరణ సంగీత మిచ్చింది—చలపతి రావు అని ఇంకో పొరపాటు కూడా వ్రాయడం జరిగింది. కాని ఆ చిత్రానికి సంగీత దర్శకులు టి. వి. రాజు అనికూడా ఆ రచయితకు తెలియక అనవసరంగా చలపతిరావుని దుయ్యబట్టడం జరిగింది.


(I Pitty Mr. chalapathi Rao)

ఇటువంటి స్వల్పమైన విషయాలు కూడా తెలియని రచయితగారు-రాజేశ్వర రావు, ఘంటసాల, పెండ్యాలలాంటి బడా సంగీత దర్శకులను విమర్శించ బూనడం నిజంగా దుస్సాహసమే అవుతుంది. వారిచే అదే వ్యాసంలో అమితంగా పొగడబడిన ప్రఖ్యాత సంగీత దర్శకుడు యం. ఎస్. విశ్వనాథం కూడా—'ఇంగ్లీషు ట్యూన్స్'-తమిళ పాటల రూపంలో యివ్వడంలో సిద్ధహస్తులని పాపం తెలుగు సంగీత దర్శకులను దుయ్యబట్టిన రచయితగారికి తెలిసినట్టులేదు.

మనం ఏదైనా ఒక 'టాపిక్‌మీద విమర్శ వ్రాయాలనుకున్నప్పుడు ఆ టాపిక్ గురించి పూర్తి డిటెయిల్స్ తెలిసివుండడం అవసరమనీ - లేనిపక్షంలో 'తప్పులెన్నువారు తమ తప్పు లెరుగరు....' అన్నట్లుగా వుంటుందనీ ఆ యా రచయితలను హెచ్చరించేందుకే ఇది వ్రాయడం జరిగింది కాని పై రచయితని విమర్శించేందుకు మట్టుకు కాదు.

మన సంగీత దర్శకులను విమర్శించిన వ్యాస రచయిత పేరు మరచిన వాడనై— రిఫర్ చేద్దామని కాగడా కోసం వెదికితే ఇంట్లో ఎక్కడా కనపడలేదు. బహుశా ఏ ఎదురింటి మహానుభావులో తన్నుక పోయుంటారు. ఇందువల్ల వ్యాసరచయిత పేరు ఉదహరించకుండా యీ విమర్శ పంపవలసి వచ్చింది. క్షమించగలరు.

జి. ప్రసాదరావు, గంగవరం.



అసలు యీ స్టిల్ ప్రచురించ దగునా తగదా అని ఆలోచించవలసి వచ్చింది ముందు. అయినా సోదర జర్నలిష్టు శ్రీ వాసిరాజు ప్రకాశం "కాగడాకు ప్రత్యేకం" అని పంపించాడు గనుక ప్రచురించక తప్పలేదు. బికూలాల్ అగర్వాల్ ఉేస్టు బాగా కనబడుతోంది యిందులో. మంజుల అడ్డం వేసుకున్న రవ్వంత తువ్వాలూ కూడా తీసి పారేస్తున్నాడు సత్యనారాయణ జేమ్సుబాండ్ 777 లో! కాగడా తరచు పేర్కొనే మంజుల యీ మంజులే అని భ్రమపడి వుంటాడు పాపం ప్రకాశం!!

కృష్ణకుమారికి స్వాగతం కాని ఒక మంచిమాట!

కృష్ణకుమారి తెలుగు తెరకు కొత్తేమీ గాదు యీనాడు ప్రేక్షకులకు ఆమెను పరిచయం చేయవలసిన అవసరం కూడా లేదు. ఒకనాడు దేదీప్యమాన తారగా వెలిగింది తెరమీద!యీనాడు మనమంతా గొప్ప నటీమణులనుకొంటున్న కొందరిలాగే తనూ వ్యక్తిగతంగా ఒక చరిత్ర సృష్టించుకుంది. వ్యక్తిగతంగా కృష్ణకుమారి మంచీదనిపించుకుంది. భార్యాభర్తలు నుంచీ అంతస్తులవరకు దాదాపు ఆమె నటించిన చిత్రాలు అత్యంత ప్రజాదరణపొందినవి! ఒక తరహా పాత్రలకు జీవంపోయగల నటి అనిపించుకొంది! పెద్ద హీరో లిద్దరితోను నటించి పేరుప్రఖ్యాతులు సంపాదించుకొంది! దాదాపు రెండు దశాబ్దాలుగా పరిశ్రమలో నిలబడి, తనకంటూ ఒక స్థానం సంపాదించుకున్న తరువాత, తను చేసుకున్న స్వయంకృతాపరాధంవల్ల తెలుగు తెరకు దూరమయింది. పరిశ్రమలోను, ప్రజలలోను ఒక వర్గం వారిచే అసహ్యించుకోబడింది! ఏవేవో వ్యూహాల్తో ఏం సాధించాలనుకుందోగాని ఏదో ఎత్తుగడలు వేసింది! తను ఆడబోతున్న అంతర్నాటకానికి పథకం వేసింది! కాగడా శర్మలాంటి అమాయకుల్ని రంగంలోకి దింపింది. అయ్యో! ఆడది! మోసం జరిగింది అని జాలిపడ్డాడు శర్మ! ఫలితంగా వ్యక్తిగతంగా కొన్ని బాధలకు గురికావలసి వచ్చినా, వ్యాపారికంగా లాభించిందనే చెప్పాలి. 'కాగడా' అన్నా కాగడా శర్మ అన్నా తెలియని అందరికీ శర్మ 'హీరో' అయ్యారు! ఈనాడు శర్మగారి పరపతి యింతగా పెరగడానికి అభిమానుల సంఖ్య పెరగడానికి పరోక్షంగా సహాయపడింది కృష్ణకుమారే అంటే చాలామంది కాదనలేరనుకుంటాము.

కాని యిప్పటికీ తీర్చలేని సందేహాలుగా నిలచిపోయిన సందేహాలివి!

సినిమాలో నటిస్తున్న వాళ్ళందరూ పతివ్రతలేనా అంటే 'అవును' అని చెప్పలేం! అయినా వ్యక్తిగతంగా ఎవరు ఎలాంటి నీచమైన స్థితికి దిగజారినా పెద్దగా బాధపడే ప్రేక్షకులు వుండరు! కారణం? వాళ్ళకు కావలసింది నటన! బాగా నటిస్తే ఆదరిస్తారు, ఆనందిస్తారు. లేకపోతే లేదు! అలాగే కృష్ణకుమారి వ్యక్తిగత జీవితాన్ని గురించి ఎవరూ పట్టించుకోలేదు! అలాంటి పరిస్థితుల్లో తనకేదో అన్యాయం జరిగిందని మొరపెట్టుకుంది. ఏ క్షణాన కాగడా శర్మ అయ్యోపాపం అన్నాడోగాని నానా అవస్థా పడవలసి వచ్చింది! అయినా ప్రాణాలకైనా తెగించి గుండె నిబ్బరంతో నిలబడగలిగారు. ప్రజలూ పరిశ్రమా కూడా సానుభూతి చూపించారు.

ఉన్నట్టుండి ఒక్కసారి సానుభూతి చూపి అయ్యో పాపం అన్నవారందర్నీ దగాచేసింది! ఫలితంగా ఆగ్రహించుకున్నవారి అనురాగానికి ఎటూ నోచుకోలేకపోయినా, సానుభూతి చూపిన వారందరూ కూడా అసహ్యించుకున్నారు. ఆ విధంగా రెండువర్గాలవారి ఆదరణకూ నోచుకోలేకపోయింది. పరిశ్రమలో ఒక వర్గం వెలివేసింది కాబట్టి యింకొకవర్గం తప్పకుండా ఆదరిస్తుంది అనుకొన్నారు కొందరు. వారనుకున్నట్టు ఎవరూ చేరదీసి ఆదరించలేదు! పైకి రెండు ముఠాలుగా కనుపించినా పెద్ద విషయాల్లో అందరూ కూడబలుక్కునే చేస్తారు! అందుకే కృష్ణకుమారిని చేరదీయలేదు అని సమర్థించారు కొందరు! కాని ఈ వ్యూహాల్ని తారుమారు చేస్తూ రెండోవర్గంవారు సాహసించి తిరిగి పరిచయం చేస్తున్నారు. అలాంటి వాళ్ళు యిన్నాళ్ళు ఎందుకు ఊరుకున్నట్టు అన్న ప్రశ్నకు సమాధానం సర్వజనవిదితం; వచ్చినపేరు మాసిపోవడానికి జరిగినకథ మరచిపోవడానికి కొంతకాలం పట్టవచ్చు! సద్దుమణిగిన తరువాత ఆ కార్యానికి పూనుకున్నారు. యిందులో ఎవరినీ అభినందించాల్సిన అవసరంగాని, విమర్శించవలసిన అవసరంగాని లేదు! కాని చెప్పవలసినదంతా కృష్ణకుమారికే! ఆ గ్లోరీ దెబ్బతింది. కృష్ణకుమారి అంటే ఫోటోల్తో పరిచయం చేయవలసిన అవసరం 'విజయచిత్ర'లాంటి పత్రికలకు కలిగింది! ఎలాగైతేనేం తెలుగు తెరకు తిరిగి పునర్దర్శనమిస్తున్న కృష్ణకుమారి నాలుగు కాలాలపాటు నటిగా నిలబడి మరింత మంచిపేరు తెచ్చుకోవాలని ఆశిద్దాం!

నైతికంగా దిగజారినా నలుగుర్ని నాశనం చెయ్యొద్దనీ అందునా అమాయకుల్నీ మంచివాళ్ళనీ రచ్చకీడ్చవద్దనీ తెలివితేటల్ని మంచికిమాత్రమే ఉపయోగించుకోమనీ ప్రార్థన!

—పి. హరిప్రకాష్, ఆర్. మనోహర్

అవీ ఇవీ అన్నీ

—కొలను బ్రహ్మానందరావు

యీనాటి యువతరంమీద నాగేశ్వరరావు భావాలు

ఈ మధ్య నాగేశ్వరరావుతో చాలా సేపు ముచ్చటించటం జరిగింది. ఆయన ఎన్నో విషయాలు చెప్పుకుంటూ వచ్చారు. అయితే వాటిలో యీ తరం ఆర్టిస్టులు తెలుసుకోవలసిన విషయాలు కొన్ని ఉన్నాయి.

నాగేశ్వరరావు ఈ రంగంలోకి వచ్చినప్పుడు పెద్దలయందు కాని, తనకన్నా సీనియర్ ఆర్టిస్టులయందుగాని కనబరచే గౌరవం, భక్తి ప్రపత్తులు ఈనాటి యువతరం ఆర్టిస్టులు చూపలేక పోతున్నారని ఒకమాట అన్నారు. అయితే సీనియర్స్ కనబడగానే నమస్కారం పెట్టాలని ఆయన ఉద్దేశ్యం కాదు. ఒక సీనియర్ ఆర్టిస్టుపట్ల జూనియర్స్ నమ్రతగా నడుచుకుంటూ, అనుభవజ్ఞులైన వారినుంచి తెలుసుకోవలసినవి కూడా తెలుసుకో లేకపోతున్నారు అని ఆయన బాధ.

ఈనాటి యువతరం ఆర్టిస్టుల్లో కొందరు అకస్మాత్తుగా ఊపిరాడనంత బిజీగా ఉంటున్నారు. పనిమీద శ్రద్ధలేదు. ఏవో వచ్చిన ఛాన్సుల్ని వినియోగించు కోవటమేగాని, పాత్రల్ని గురించి జీర్ణం చేసుకునే వ్యవధి కూడా లేకుండా వారికి పోతున్నదనీ, అందుకని సీనియర్స్‌ని గౌరవించటం కూడా నేర్చుకో లేకపోతున్నారేనని ఆయన బాధ.

"నామటుకు నేను కొత్తగా వచ్చినప్పుడు ఎంతో నమ్రతగా వినయ విధేయతలతో ప్రవర్తించాను కాబట్టే ఇంతకాలం నిలవగలిగాను. నన్ను చూచి కొంతమంది జూనియర్స్ మోరసాచి చెయ్యి పైకెత్తి 'విష్' చేసినవారూ లేకపోలేదు. వారిని గురించి నేనేమీ బాధపడటం లేదు కాని, పరిశ్రమ యీ స్థితికి వచ్చిందేనని మాత్రమే నా బాధ" అన్నారాయన.

ఇవాళ విఠలాచార్యగారి చిత్రంలో నేను ఆనాడు నాగయ్యగారు ధరించిన పాత్రను చేస్తున్నాను. అదే చిత్రంలో నాగయ్యగారు యింకో వేషం వేస్తున్నారు. నాగయ్యగారు ఉండగా ఆ పాత్రను నేను వేస్తున్నానే అని నాకు సంకోచం రాకపోలేదు. అందుకే భక్తి పురస్సరంగా, గౌరవంతో ఆయనకు పాదాభివందనంచేసి నన్ను ఆశీర్వదించమని ఆయనకు నమస్కరించాను. ఇదేదో గొప్ప కోసం చెప్పు కోటం లేదు నేను. నా అంతరాంతరాల్లో ఉన్న భావాన్ని మీకు చెబుదామనే నా ఉద్దేశ్యం. ఈ కనీస మర్యాదను, యీ విధేతను ఈ యువతరం కళాకారులు పాటిస్తారేమోనని మీకు చెబుతున్నాను." అన్నారాయన.

ఇది యుగసంధి. గత తరానికీ యీ తరానికీ చాలా వ్యత్యాసముంది. ఈనాటి ఫాస్ట్ లైఫ్‌లో ఈ మర్యాదను పాటించేవారు తక్కువ. అయినా కూడా సీనియర్స్ అభిప్రాయాలను తెలియ చేయవలసిన ధర్మం ఉంది కాబట్టి యిదంతా రాశాను.

సాంప్రదాయాలను పాటించి పదిమందితో మంచిగా మెలగేవారు కలకాలం కలకల్లాడుతూ ఉంటారు.

కార్మికుల నిధి పత్రికలవారి విరాళాలు

జగ్గయ్యగారి నిర్వహణలో సౌభాగ్య కళాచిత్ర కంపెనీ ప్రారంభించబడిన సందర్భంగా శ్రీ జగ్గయ్య వారి ఆఫీసులో పత్రికా ప్రతినిధుల సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆ సంస్థ వివరాలను తెలియచేశారు. నిర్మాత రామారావును పరిచయం చేశారు. కెమెరామన్ ఎస్. ఎస్. లాల్ ఈ చిత్రానికి దర్శకుడు. అయితే అతను షహీద్ లాల్ అనే తన పూర్తిపేరుతోనే దర్శకుడుగా వ్యవహరించ బోతున్నాడు.

జగ్గయ్య ఈ చిత్రంలో ద్విపాత్రాభినయం చేస్తారు. సోషల్ పిక్చరే అయినా యిదొకకొత్త రకం ఫాంటసీ. ఇందులో దయ్యంపాత్ర విచిత్రమైంది. ఈ దయ్యమే చివరికి మేలు చేస్తుంది. ఒక మనిషిని పెళ్ళి కూడా చేసుకుంటుంది!

కంపెనీ వివరాలన్నీ అయిన తర్వాత యిష్టాగోష్టి జరిగింది. ఆ రోజే శారదా స్టూడియో కార్మికుల సమ్మె సందర్భంగా మిగతా స్టుడియోలన్నీ కూడా మూతపడే క్లైమాక్స్ ఘట్టం ఏర్పడింది. ఈ విషయాన్ని గురించి ఛేంబర్‌వారు సుదీర్ఘ చర్చలు జరుపుతున్నారు ఆ రోజున.

శారదాస్టుడియో కార్మికుల సహాయార్థం అందరూ తోడ్పడాలని జగ్గయ్యగారు విజ్ఞప్తి చేశారు. అప్పటి కప్పుడు జర్నలిస్టు లందరూ యధాశక్తి విరాళాలిచ్చారు. దాదాపు అయిదారొందలయింది. దీనిలో జగ్గయ్యగారి కంపెనీ తరపున కూడా మరి కొంత చేర్చి వారికీ అందచేస్తామన్నారు.

జర్నలిస్టులు కార్మికులకోసం ధన సహాయం చేయటం చెప్పుకోదగ్గ విషయం!

బంగారు తల్లిని భుజాన వేసుకుంది జమున! మరి రామాలయాన్ని!!

'బంగారు తల్లి' చిత్రం నిర్మాణంలో వున్నది మొదలు రిలీజ్ అయేదాకా జమున తన పాత్రను గురించి చాలా గొప్పగా చెప్తూవుండేది. చాలా బాగాచేశానని ఆమెకు నమ్మకం. అయితే చిత్రాన్ని చూచిన నాకు చప్పగా కనిపించింది. కారణం జమున కాకపోవచ్చు. ఆ పాత్రమీద రావలసిన సింపతీ రాలేదు. ఈ రోజుల్లో ఒక్క వెయ్యి రూపాయల కోసం—ఇంట్లో నగలు వుంచుకుని—అంతగా బాధలుపడే వారెవరూ ఉండరు. పైగా అంతా కృత్రిమంగా



ఇదో కొత్త రకం సీను! ఇందులో బొమ్మా బొరుసూ రమాప్రభా కనుపిస్తారు మనకు! రమాప్రభ సాగుడులో బెండకాయ జిగురు కనుపిస్తోంది. పై నున్న పిల్ల మందుకొడితే తప్ప పనికిరాదనిపిస్తోంది. బొమ్మా బొరుసులో ఒక సుందర ఘట్టం!

కనుపించింది కథ.

'బంగారు తల్లి' చిత్రాన్ని చూచిన తర్వాత రామవిజేతావారి 'రామాలయం' చిత్రం రషెస్ చూశాను. ఆ చిత్రంలో జమున నటన ఉత్తమ స్థాయిలో ఉంది. ఆ మాట కొస్తే ఆమెదే కాదు. విజయనిర్మల, జగ్గయ్య, శోభన్‌బాబు కూడా బ్రహ్మాండంగా చేశారు. చిత్రంలో ఎంతో నేటివిటీ ఉంది. 'టీమ్ స్పిరిట్' అంటే ఏమిటో 'రామాలయం' చూస్తే తెలుస్తుంది. ఈ చిత్రంలో తను గొప్పగా చేసానని జమున ఎందుకు చెప్పుకోవటం లేదూ అనిపించింది నాకు.

నాకు తోచిన కారణం—ఒక్కటే! ఆ రోజుల్లో నర్గీస్ ధరించి పేరు తెచ్చుకున్న పాత్రను తను వేస్తున్నాననే తృప్తి ఆమెకు ఉన్నదనుకుంటాను. నర్గీస్ చేసినట్లుగా చేయటమూ, అదే మేకప్ యిచ్చుకోటంలో ఒరిజనాలిటీ ఏముంది? 'రామాలయం'లో ఆదర్శ గృహిణిగా ఆమె నటనను చూచిన

అవీ యివీ అన్నీ

తర్వాత యిక జమున 'బంగారు తల్లి'ని మరిచిపోయి దీన్ని గురించే చెప్తుందనే నమ్మకం నాకుంది.

బుకింగ్‌లు లేకపోతే రిటైర్ కాక తప్పదు మరి!

జానకి తెలుగు చిత్రాల్లో నటించటం చాలా తక్కువ కారణ మేదైనా. తమిళంలో ఆమె మంచి నటిగా పేరు తెచ్చుకుంది. నిర్మాత కూడా అయింది. కె. బాలచందర్ దర్శకత్వంలో ఆమె ఒక చిత్రాన్ని నిర్మించి బాగా సంపాదించింది కూడా. ఇప్పుడు మళ్ళీ చిత్రాన్ని ప్రారంభించింది. అయితే దానికి దర్శకుడు కె. బాలచందర్ మాత్రం కాదు. ఆయనకు కథ నచ్చలేదని మానేశారట! ఇంతకు ముందు ఆమె నిర్మించిన తమిళ చిత్రంలో (హిందీ 'మమత') ద్విపాత్రాభినయం చేసింది. పేరు తెచ్చుకుంది. మళ్ళీ రెండో చిత్రంలో కూడా అలాంటి ద్విపాత్రాభినయం పాత్రనే పెట్టిందిట! ఒకసారైతే నావల్టీ'గాని ప్రతి చిత్రంలోనూ అలాగే ఉంటే బాగుండదని బాలచందర్ ఒప్పుకోక పోయేసరికి మరొక దర్శకుణ్ని పెట్టి చిత్రం తీస్తోంది!

కాబట్టి యిక బాలచందర్ చిత్రాల్లో ఆమెకు అవకాశం ఉండక పోవచ్చునని ఊహాగానం. క్రమేణా ఆమెకు తమిళ చిత్రాల్లో కూడా అవకాశాలు తగ్గుతున్నాయి. అందుకని తనే 'రిటైర్' అవుతున్నా నన్నదామె!

తమిళంలోని 'ఇరుకోడుగళ్' చిత్రాన్ని తెలుగులో జెమినీవారు తీయబోతూ తమిళంలో జానకి ధరించిన ఆ పాత్రను వేయవలసిందిగా కోరారు. ఆ చిత్రంలో నటిస్తుందో లేదో యింకా తెలీదు.

గమ్మత్తేమిటంటే — నటీ నటులకు బుక్కింగ్స్ తగ్గేసరికి మేమే 'రిటైర్' అవుతున్నామంటారు! అదీ అసలువిషయం!

ఊహూరా షష్టి పూర్తి!

పి. పుల్లయ్య గారి షష్టి పూర్తి ఉత్సవాన్ని జై హింద్ సత్యం జరిపాడు. తర్వాత నెల్లూరులో నెఫ్కావారు జరిపారు. విజయవాడలో నవయుగవారు జరిపారు. ఇలా ఒక్కొక్క వూళ్ళో జరుపుకుంటూపోతే అది 'స్టేల్' అవుతుంది.

అందరికీ తల్లో నాలుకగా మెలిగే పుల్లయ్యగారి షష్టి పూర్తి ఉత్సవాన్ని మద్రాసులో సినిమా పరిశ్రమ మొత్తం కలిసి చేస్తే ఎంతో హుందాగా ఉండేది. ఫిలిం ఛేంబరుకు ఆయన ఎంతో సేవ చేశాడు కదా! పరిశ్రమ యీ విషయంలో ఎందుకు ముందడుగు వేయలేకపోయింది?

ఏం కథలో ఏం రంగులో!

ఇకమీద తెలుగు పరిశ్రమ రంగుల మయం కాబోతోంది. విఠలాచార్యగారు నిర్మిస్తున్న చిత్రం మినహా నాగేశ్వర్రావు నటిస్తున్న చిత్రాలన్నీ రంగుల్లోనే తయారవుతున్నాయి. రామారావు నటిస్తున్న శ్రీకృష్ణసత్య విశ్వేశ్వర్రావు నిర్మిస్తున్న చిత్రమూ రంగుల్లోనే నిర్మాణమవుతున్నాయి. క్రిష్ణ నటిస్తున్న దాదాపు పది చిత్రాలు రంగుల్లోనే చూడబోతున్నాము! శోభన్‌బాబు నటిస్తున్న చిత్రకళావారి చిత్రమూ రంగుల్లోనే ఉంది. ఈ విధంగా రంగులజాడ్యం పెరిగింది.



చంద్రకళ కాళ్ళు జ్యోతిలక్ష్మి చేతుల్లా వున్నాయి! ఎంత నాజూకుదనం కావాలనుకున్నా వుండవలసిన చోట్లలో అయినా పిసరంత కండ వుండాలి. అందుకే ఎక్కడాకర్షణ వుందో అక్కడే కేంద్రీకరించాడు శోభన్‌బాబు! "కిలాడీ బుల్లోడు" లో చంద్రకళతో చిన్న శృంగారం!

దీన్ని జాడ్యం అని ఎందుకన్నా నంటారా? 'మోసగాళ్ళకి మోసగాడు' చిత్రం రంగుల్లో కన్నుల పండువగా ఉంది. అలాగే దసరాబుల్లోడు కూడా. ఈ రెండూ రంగుల్లో బాగుండేసరికి అందరూ రంగుల మీద దృష్టి సారించారు.

అయితే ఆ రెండూ రంగులు అవసరమైన చిత్రాలు అనే విషయాన్ని మర్చిపోతున్నారు. ఆ కథలకు, లొకేషన్స్‌కు రంగు అవసరం కాబట్టి అవి రాణించాయి. బ్లాక్ అండ్ వైట్‌లో తీస్తే సరిపోయే చిత్రాలను కూడా రంగుల్లో తీయటం అనవసరం. ఖర్చు పెంచుకోవటమూ—తీరా డబ్బురాలేదని వాపోవటమూ జరుగుతుంది!

భానుమతి సినిమాలో ఇంతకీ హీరో ఎవరు?

భానుమతి చాలా విచిత్ర వ్యక్తి. ఆమె ఒక చిత్రానికి దర్శకత్వం వహించబోతోంది అందులో ఒక పాత్రకు మొదట శోభన్ బాబును బుక్ చేసింది. బుక్ చేసిన చాలాకాలానికి గాని ఆమె షెడ్యూల్స్ వేసుకోలేదు. తీరా షెడ్యూల్స్ వేసుకుందాం అనుకునే సరికి శోభన్‌బాబు వద్దనుకుంది. అందుకని క్రిష్ణను బుక్ చేసింది అప్పుడు. మళ్ళీ కృష్ణకూడా బిజీ అయిపోయాడు. 'మట్టిలో మాణిక్యం' విడుదలైన తర్వాత చలాన్ని పెట్టుకుందామనుకుంది. మళ్ళీఅదీ విరమించి క్రిష్ణే అంది! క్రిష్ణకే యిది అగమ్యగోచరమైంది!!

మొన్నిమధ్య ఆమె ప్రారంభోత్సవం చేస్తూ క్రిష్ణను ఆహ్వానించింది. అసలు ఆ చిత్రంలో తను ఉంటాడో మరెవర్ని పెట్టుకుంటుందో అని అతను వెళ్ళనే లేదు సరికదా తను అందులో వున్నానని కూడా చెప్పుకోలేక పోతున్నాడు!

క్రిష్ణ నిష్కపటి అని చెప్పేందుకు యింతకుమించి మంచితార్కాణం ఏం కావాలి?

తెలుగు ప్రజల కోరిక ఆదుర్తి దర్శకత్వం!

ఆదుర్తిసుబ్బారావు తెలుగుచిత్రం తీయటం లేదేమని ఆయన ఫాన్స్ చాలా కాలంగా ఆవేదన పడ్తున్నారు. ఆయనే ఒక చిత్రాన్ని తెలుగులో తీయాలనుకున్నారు అయితే అంతకన్నా ముందుగా దుక్కిపాటి మధుసూదనరావుగారు అన్నపూర్ణా ఆర్ట్స్ బేనర్‌లోనే ఆదుర్తి దర్శకత్వాన రంగుల్లో యద్దనపూడి సులోచనారాణి నవల'విజేత'ను తెర కెక్కించబోతున్నారు. నాగేశ్వర్రావు, వాణిశ్రీ, వెన్నీరాడై నిర్మల, గుమ్మడి తదితరులు నటించే ఈ చిత్రం నవంబరులో సెట్స్‌కి వెళ్తుంది.

ఇంతవరకూ రంగుల్లో చిత్రాన్నితీయని మధుసూదనరావుగారు కూడా 'ఫాలిన్ లైన్' అయ్యారా అని అడిగాను.

'నాకు రంగుల్లో తీయాలని లేదు. కాని కథకు రంగు అవసరమనుకుంటేనేతీయాలి. బ్లాక్ అండ్ వైట్‌లో తీస్తే సరిపోయే కథకు రంగుదేనికి! ఇప్పుడీకథకు రంగుఅవసరం కాబట్టే తీయాలనుకున్నాను' అన్నారాయన!

కన్విక్షన్ కావాలి భావనారాయణ గారూ!

నిర్మాత ఎస్. భావనారాయణ గారికి నిశ్చితమైన అభిప్రాయాలుండవు. ఆమధ్య వీనస్ స్టుడియోలో పిల్లలతో ఒక చిత్రాన్ని ప్రారంభించినప్పుడు 'ఇన్నాళ్ళూ ఏవో చిత్రాల్ని తీశాను. ఇకమీదట పర్పస్‌ఫుల్ చిత్రాల్నే తీయాలని దీన్ని ప్రారంభించాను' అన్నారు. అందరం అభినందించాం.

కాని యిప్పుడు—'మోసగాళ్ళకు మోసగాడు' విజయాన్ని సాధించటంతో మళ్ళీ ఆయన దృష్టి అలాంటి చిత్రం మీదకే పోయింది! కృష్ణ — విజయనిర్మలతో అలాంటి కథనే రంగుల్లో మళ్ళీ తీయబోతున్నా డాయన.

'మోసగాళ్ళకు మోసగాడు' లో రంగు మోజు మాత్రమేకాక తెలుగువారికి ఒక నావెల్టీ వుందనిపించింది ఆ చిత్రంలో. ఇప్పుడు అదే మూసలో మరికొన్ని తయారవుతున్నాయి. భావనారాయణగారు కూడా అలాటి చిత్రాన్ని అదే విధంగా తీస్తే కొత్తదనం ఏముంటుంది? ఆలోచించండి!!

ఒక వైపు పురాణం మరోవైపు క్రైమ్!

నిడమర్తి సత్యంగారి భార్య రంగుల్లో బాపు దర్శకత్వంలో సంపూర్ణరామాయణం' చిత్రాన్ని నిర్మిస్తున్నారు. భార్య నామ మాత్రంగా నిర్మాత కావచ్చు కాని వ్యవహారమంతా ఆయనే చూచుకుంటారు.

'సంపూర్ణ రామాయణం' చిత్రాన్ని రంగుల్లో తీస్తున్నందుకు ఆయన టేస్ట్‌కు అభినందించాలి.

కాని ఆయన సహకారంతోనే గబ్బిట వెంకట్రావు క్రిష్ణతో ఒక 'బాండ్' టైప్ చిత్రాన్నికూడా నిర్మిస్తున్నారు. ఇది తమాషాగా లేదూ!


అయితే ఆయన చేసేది వ్యాపారం కాబట్టి మనమేమీ అనేందుకు లేదు!

ఒకే స్టూడియోలో రెండు ఫ్లోర్స్‌లో యీ రెండు చిత్రాల షూటింగ్సూ జరుగుతున్నాయి!అక్కడ శ్రీరామచంద్రుడు! ఇక్కడ తొడలూ పిస్తోళ్ళూ! అదీ తమాషా! అందుకే అభినందిస్తున్నాను సత్యంగారి వ్యక్తిత్వాన్ని! ✱

ముఖ చిత్రాలు: శ్రీ కన్నయ్య సమర్పించిన "నా తమ్ముడు" లో భారతి జయకుమారి

బంగ్లాదేశ్ సమస్య: తర్జనభర్జన:

25-8-71 కాగడా సంచికలో శ్రీ జగ్గయ్య "బంగ్లాదేశ్ సమస్య" మీద వెలిబుచ్చిన భావాలను పాఠకలోకం ఎంత -శ్రద్ధా సక్తులతో తీసుకున్నదో చెప్పాలంటే గత రెండు సంచికలుగా సాగుతున్న తర్జన భర్జనలే అందుకు నిరూపణ. ఏమైనా పాఠకుల్ని మరీ బోరు కొట్టించకుండా వుండడంకోసం యీ సమస్య మీద చర్చను యింతటితో నిలుపు చేస్తున్నాము. —ఎడిటర్.)



యోగి వేమనలో నాగయ్యకాదు. "రామాలయం"లో ఆ నాగయ్యను మరపించిన శ్రీ జగ్గయ్య. ఆకాశోన్నతంగా నటించాడీ చిత్రంలో జగ్గయ్య. రామవిజేతా సోదరులు నిజంగా ధన్యులు. అంత చక్కని చిత్రం తీశారు!

బంగ్లాదేశ్ సమస్యపై జగ్గయ్యగారి భావాలను విమరిస్తూ రమణగారు వ్రాసిన వ్యాసం చదివాను. రమణగారు బంగ్లాదేశ్ సమస్యను తెలంగాణా సమస్యతో పోల్చారు. తెలంగాణా ఉద్యమం ఎందుకు వచ్చిందో బంగ్లాదేశ్ విప్లవం ఎందుకు తల యెత్తిందో ప్రతి ఒక్కరికీ తెలుసు. ఆ ఉద్యమాలకున్న పూర్వాపరాలను ఆలోచించకుండా రెంటినీ ఒకే గాటకట్టటం మంచిదిగాదు. తెలంగాణా సమస్య పూర్తిగా ఆర్థికపరమైనది. బంగ్లాదేశ్ సమస్య కేవలం ఆర్థిక వ్యత్యాసమువలన వచ్చింది కాదు. పశ్చిమ పాకిస్తాను నియంతలు వాళ్ళపై చూపిన జాతి వివక్షతే అందుకు కారణం. మొదటినుంచీ పశ్చిమ పాకిస్తాను తూర్పు బెంగాల్‌ను బానిస రాజ్యంగానే చూస్తూ వచ్చింది. పాకిస్తాను తలంచినట్లుగా మత తత్వదేశంగా వుండటానికి బెంగాల్ ప్రజలు వ్యతిరేకులని ఎన్నికలలో చెప్పారు. తెలంగాణా వుద్యమాన్ని అన్ని రాజకీయ పార్టీలూ, మొత్తం ప్రజలూ బలపరచలేదని తెలుస్తుంది కాని కొన్ని కొన్ని ప్రత్యేక హక్కులు కావాలని ఎక్కువ మంది కోరారు. బంగ్లాదేశ్ విప్లవం యే ఒక్క రాజకీయ పార్టీకీ చెందింది కాదు. యావత్ బంగ్లాదేశ్ ప్రజలూ విప్లవానికి వెన్నెముకగా వున్నారు. రమణగారు విప్లవానికి ముందు జరిగిన తతంగాన్ని మరచారా! యాహ్యాఖాన్ ఒక వంక ప్రజాప్రతినిధులతో మంతనాలు సాగిస్తున్నట్లు నటిస్తూనే వేరొక వంక సైన్యాన్ని దింపి ప్రజలను ఊచకోత కోయించాడు. నిజంగా తూర్పు బెంగాలు కూడా మా దేశంలో ఒక భాగం, వాళ్ళు మా సోదరులు అనే భావం యాహ్యాఖాన్ మనస్సులో యించుకైనా వుంటే అంతటి ఘోరమైనటువంటి నరహత్యలకు పూనుకొనేవాడేనా? పశ్చిమ పాకిస్తాను సైనికులు బెంగాలీ అన్న వాడినల్లా కాల్చి వేస్తామని బహిరంగంగానే చెబుతూంటే ఇంకా బంగ్లాదేశ్ పాకిస్తానులో అంతర్భాగంగా యెట్లా వుండగలదు! ఇది పాకిస్తాను ఆంతరంగిక సమస్య కానే కాదు. దాదాపు 80 లక్షల మంది శరణార్థులను మన మీదకు తోలి మన ఆర్థిక వ్యవస్థను దివాళా తీయించాలని ప్రయత్నం చేస్తుంటే ఇది పూర్తిగా పాకిస్తాను అంతరంగిక సమస్య మన కనవసరము, అని మిన్నకుండటమా! మనమేమీ రమ్మనమని వాళ్ళను ఆహ్వానించలేదు. చావునుంచి బయటపడటానికని కన్ను లొట్టపోయి వచ్చిన వాళ్ళను మరల ఆ చావులోకి పంపిస్తామా? ఇది పూర్తిగా పాకిస్తాను అంతరంగిక సమస్యే అని ఇంకా ఎవరైనా భావిస్తే అది మన తెలివి తక్కువ పనే అవుతుంది.

రమణగారు సింహళంలో విప్లవాన్ని బంగ్లాదేశ్ విప్లవంతో పోల్చారు. సింహళంలో పరిస్థితులతో బంగ్లాదేశ్ పరిస్థితులు పోల్చి చూద్దాము. సింహళంలో ప్రజలచేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు ప్రభుత్వాన్ని పరిపాలిస్తున్నారు. బంగ్లాదేశ్‌లో ప్రజలచేత ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులను కాలదన్ని సైనిక నియంతలు అధికార దాహంతో పరిపాలించాలని చూస్తున్నారు. బంగ్లాదేశ్‌లోని ప్రజా ప్రతినిధులూ, మొత్తం ప్రజలూ విప్లవాన్ని నడుపుతున్నారు. అందుకనే పాకిస్తాను నియంతలు నరహత్యలకు పాల్పడినా వెనుకంజవేయక ఇప్పటికి 90 వంతుల భూభాగాన్ని స్వాధీనం చేసుకోగల్గారు. కాని సింహళంలో ప్రజల చేతిలో ఓడిపోయిన అభివృద్ధి నిరోధక శక్తులు యువకులలో నిరుద్యోగ సమస్య లాంటి నిరుత్సాహ వైఖరిని ఊతగా తీసుకొని ప్రభుత్వ వ్యతిరేకులుగా చేయాలని చూసారు. అంతేగాకుండా కొన్ని విదేశీ శక్తులు గూడా ఉద్యమం జన్మించడానికి కారకులయ్యారు. అంతేగాక సింహళంలో మొత్తం ప్రజలు విప్లవానికి వెనుకలేరు. ఉద్యోగాలు లేక నిరుత్సాహపడిన యువకులూ అభివృద్ధి నిరోధక శక్తులూ విదేశీ శక్తులు కుట్రతో పన్నిన వలలోపడి తాత్కాలికంగా విప్లవానికి పూనుకున్నారు. కాని తరువాత తమ తప్పుతెలిసికొని చాలామంది ప్రభుత్వంతో చేరిన సంగతి రమణగారికి తెలియదు కాబోలు. కాబట్టి ఇటువంటి ఉద్యమాన్నీ, బంగ్లాదేశ్ విప్లవాన్నీ ఒకే గాటకట్టి కన్నులుండి కూడా చూడలేని

జగ్గయ్య భావాలు నిష్పాక్షికాలు:

గ్రుడ్డిదానిగా మన ప్రభుత్వమును ప్రవర్తించమంటారా! సింహళంలో విప్లవానికి, బంగ్లాదేశ్ విప్లవానికి గల తేడాను గుర్తించలేనంత తెలివతక్కువ వాళ్ళుగాదు ప్రజలు. బంగ్లాదేశ్‌లో పిన్నలు మొదలుకొని పెద్దల వరకు తమ దేశంకోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడుతున్నారుగాని కాసుకోసం కక్కుర్తిపడి కాదని ప్రపంచ ప్రజలందరికీ తెలుసు. కాసుకోసం బంగ్లా సైన్యంలో చేరాల్సిన పని లేదు. ఏ మత తత్వ పార్టీలోనో రజాకార్లలోనో చేరితే వాళ్ళకు పాకిస్తాను ప్రభుత్వం తగినంత డబ్బిస్తుంది. కాని బంగ్లాదేశ్ వీరులు అంతటి హీనస్థితిలో లేరు. బంగ్లాదేశ్ వీరుల దేశభక్తిని అవమాన పరిచే యిటువంటి తప్పుడు ప్రచారాన్ని ఒక సహృదయుడు చేయదగిన పని కాదు. ఎవరు ఏమన్నా బంగ్లాదేశ్ వీరులు స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను కూడా ఇవ్వడానికి సిద్ధపడ్డ త్యాగశీలురు. డబ్బులకు కక్కుర్తిపడే రకంగాదు. అక్కడ విప్లవం జయించటం తథ్యం. మనము సహాయము చేసినా చేయకపోయినా అక్కడి విప్లవాన్ని ఆపడం యెవ్వరికీ తరంగాదు.

చైనా అమెరికాల కలయిక అమెరికా ఓటమికి కారణమని రమణగారన్నారు. వారే వేరొక చోట రష్యా భారతదేశ విదేశాంగ విధానము అపజయం పాలయ్యిందన్నారు. కాని రష్యా విదేశాంగ విధానము విజయం సాధించటం వల్లనే అమెరికా చైనాతో సఖ్యతకు తహ తహ లాడుతుందన్న విషయం సుస్పష్టం. అయితే అమెరికా పూర్తిగా ఓటమి చెందినదని చెప్పలేము. ఎక్కడ అవకాశము చిక్కినా యెదురు దెబ్బతియటానికి చూస్తుంటుంది. ప్రపంచ ప్రజావిప్లవం వెల్లువలాగా వస్తున్న యీ తరుణంలో విప్లవాన్ని చీల్చడానికే అమెరికా చైనాతో చేయికలుపుతుందని మాత్రం మరచిపోవద్దు. గుడ్డిగా రష్యా వ్యతిరేక వైఖరి కారణంగా చైనా అమెరికాతో నేస్తానికి సిద్ధమయ్యింది. బంగ్లాదేశ్‌లో విప్లవాన్ని అణచడానికి అమెరికాతోపాటు చైనా కూడాచేయూత నిచ్చింది. ఆ ధైర్యంతోనే నరహంతకుడు యాహ్యాఖాన్ మూకుమ్మడి హత్యలకు తయారయ్యాడు. ఇది చైనా అమెరికాల కలయిక వలన కలిగిన ప్రపంచ శాంతి! సూడాన్‌లో కమ్యూనిస్టులను హతమార్చిన నుమీరీకి చైనా అభినందన సందేశాలు పంపింది. ఇదీ చైనా విప్లవానికి చేస్తున్న సహాయం! మాటలలో విప్లవం అచరణలో అభివృద్ధి నిరోధక శక్తులు! సామ్రాజ్య వాదులకు సహాయము చేస్తున్న చైనాను అమెరికా సమర్థించక యేంచేస్తుంది? అయితే ఎంతగా విప్లవానికి ఆటంకం వస్తుందో అంతకు రెండింతలుగా మరల పుంజుకుంటుంది. కాబట్టి ప్రజా విప్లవాన్ని దొడ్డిదారిన పట్టించినంత మాత్రాన విప్లవం ఆగదు. రమణగారు ముజీబ్ ఒక్కడేగాదు ప్రపంచంలో చాలామంది వున్నారని అన్నారు. ఆ విషయం యెవరు కాదన్నారో

(తరువాయి 15 వ పేజీలో)

ఎడిటోరియల్

"ఈ పత్రికలవాళ్ళు పొగిడితే ప్రజలు ఒక రూపాయి యిస్తారా? పొగడకపోతే మానేస్తారా!"—ఇది నటుడు శ్రీ నాగభూషణం పత్రికల వాళ్ళమీద విసిరిన ఒక విసురు. మోసగాళ్ళకు మోసగాడు చిత్రాన్ని పత్రికలన్నీ బాగా మెచ్చుకున్నాయి, అందరూ సెభాష్ అన్నారు అన్నమాటకు జవాబుగా నాగభూషణం ఆ విసురు విసరడం జరిగింది. శ్రీ నాగభూషణం విసురులో అర్థం లేకపోలేదు. నిజాయితీ కొరవడలేదు. లోపలున్న భావాన్ని లోపల దాచుకోలేనివాడు గనుకనే నలుగుర్లో అనగలిగారు. ఇందుకు పత్రికల వాళ్ళు బాధపడకూడదు. తమను గురించీ అమ్ముడుపోయిన తమ కలాల్ని గురించీ సిగ్గుపడాలి. ఆత్మాభిమానం వుంటే వచ్చే జన్మకైనా అలాటి వృత్తిలోకి రాకూడదని తమను తాము ఆంతరంగికంగానైనా శపించుకోవాలి. పత్రికల వ్రాతలకు యీనాడు ప్రజల్లో విలువ నశించిపోయింది గనుకనే ఆయన యదార్థం మాట్లాడారు అనగలుగుతున్నాం. అన్ని పత్రికల్నీ కాదు యీ అంటున్నది. ప్రజలమీదా యదార్థం మీదా బ్రతికే పత్రికలుకూడా కొన్ని వున్నాయి. శ్రీ నాగభూషణం విసురు ఎవరికి వర్తిస్తుందో అందరికీ తెలుసు. అలాటి వాళ్ళకే ఆ చురక. అయితే యిక్కడ శ్రీ నాగభూషణాన్నికూడా ఒక్కటి ప్రశ్నించవలసి వుంది. అసలు పత్రికల్ని యిలా ఎవరు చెడగొట్టారు? దేనికి చెడగొట్టారు? అని. లంచం మానవబలహీనతల్లో ముఖ్యమైనది. అది యిచ్చేవాడు లేనప్పుడు పుచ్చుకునే వాడూ వుండడు. జర్నలిష్టుల్ని అలాటి దుర్గతికి దించింది తనలాంటి (తానుకారేమో!) నిర్మాత లేనన్నది ఆయన కాదనలేని సత్యం. ఇందులో యింకొక సత్యంకూడా వుంది. డబ్బిచ్చి పొగిడించుకున్నా ఆ పొగడ్తలవల్ల చిత్రాలకు ఒక్క రూపాయి ఆదాయం కూడా ఎక్కువ రాదన్నది ప్రతి నిర్మాతకూ తెలుసు. మంచి చిత్రాన్నీ తిట్టి రాస్తేకూడా ప్రజలు ఆ రాతల్ని దృష్టిలో పెట్టుకుని ఆ చిత్రాలకు పోవటం మానరు అన్నది కూడా ప్రతి నిర్మాతకూ తెలుసు. అలాంటప్పుడు ఎందుకు వందలిచ్చి తమ తమ ప్రతి చిత్రాన్ని కళాఖండమని వ్రాయించుకుందుకు ఎందుకు తలబడుతున్నారు. ఏమిటీ దరిద్రం?—దీనికి ఒక్కటే జవాబు. పత్రికల విమర్శల వల్లగానీ పొగడ్తలవల్లగానీ తమ తమ చిత్రాలకు ప్రజాభిప్రాయం మారదని తెలుసుండి కూడా పత్రికల వాళ్ళ కలాల్ని తప్పుదారి పట్టిస్తున్నది ఒకే ఒక ప్రయోజనం కోసం. సమర్థతను బట్టి కాకపోయినా చిత్రాన్నిబట్టి కాకపోయినా పదిమంది ప్రముఖుల్లో ఒకడు అనిపించుకోవాలన్న 'వేనిటీ' కోసం ప్రతి నిర్మాతా మధనపడతాడు. ప్రజల్లో డబ్బువచ్చినా రాకపోయినా కనీసం పరిశ్రమలో అయినా ఒక వ్యక్తిత్వం సంపాదించుకుందామనుకుంటాడు యీ రాతలవల్ల! అందుకోసం డబ్బిస్తాడు. రాయించుకుంటాడు. తననూ తన చిత్రాన్ని పొగిడిన పత్రికల్నీ చేత్తో పట్టుకు తిరుగుతాడు ఆ నాలుగు రోజులూ! తన చిత్రానికి ప్రజాభిమానం లభించిందా సరేసరి—లేదా ప్రతి నిర్మాతా శ్రీ నాగభూషణం అన్నమాటే అంటాడు అయిదో రోజున. లేకపోతే రెణ్ణెల్ల తర్వాత! తిరిగి తదుపరి చిత్రానికైనా బుద్ధి మార్చుకుంటాడా—ఉహు! మళ్ళీ డబ్బిస్తాడు. మళ్ళీ పొగిడించుకుంటాడు. అందుచేత ఎవర్ని ఎవరు నిందించాలి? ఎవర్ని ఎవరు అవహేళన చెయ్యాలి? ఇది శ్రీ నాగభూషణం వంటి పెద్దలు ఆలోచించి ఏం చేస్తే పత్రికలూ వాటి వ్రాతలూ మారతాయో యదార్థ దృక్పథం వ్రాతల్లో ధ్వనిస్తుందో సలహా యివ్వాలి. ఆ సలహాలు సలహాగా మాత్రమే కాకుండా పరిశ్రమ అనుసరించేలా ప్రయత్నించాలి. అంతవరకూ శుష్కమైన విసుర్లే అనిపించుకుంటాయి అవి! —ఎడిటర్.

వెళ్లిపో నాగేశ్వర్రావ్ వెళ్లిపో

"అత్తవారింట్లో అద్దంలో చూసుకునేటప్పుడు
ఈ మచ్చనుచూసి నన్ను గుర్తు చేసుకుంటావు కదు పారూ!"

గుండెను పట్టి పిండావు
వూగింది ఒక్క వుదుటున నా తనువెల్ల
మాట్లాండిది నువ్వయితే
మ్రాన్పడింది నేను

"మాధవీ! మాధవీ
నీ నోటినుండి నెత్తురు
కండ కండలుగా స్రవిస్తే........."

నా నోటినుండి నిజమైన
నెత్తురు వస్తున్నదేమోనని
తడుము కున్నాను.

"తీరెనుగా నేటితో నీ
తీయని గాథా
మిగిలి పోయె నీ
మదిలో తీయని బాధ"

అటు ప్రేమైకమూర్తి వాసంతి
ఇటు రక్తం కక్కే రవి బింబం
దిగంతాల కేసి పయనిస్తున్నావు నువ్వు
దిక్కులు పిక్కటిల్లేటట్లు అరవాలను కున్నాను నేను
పరుగు పెట్టి నిను పట్టాలను కున్నాను
"పదరా బ్రదర్" అన్నాడు పక్కనున్న నా నేస్తం
"పూర్ ఫెలో" పెదవి విఱచి "పుష్ అవుట్" కేసి నడిచాను.

"పయనమయె ప్రియతమా! నను మఱచి పోకుమా"

గుండెయి మండే యిసుక యెడారిలో
ప్రియసఖి "లైలా" కొసం తల్లడిల్లావు నువ్వు
తడిసిన చేతిరుమాలును జేబులో పెట్టుకున్నాను నేను.

"ముద్దబంతి పూపులో మూగకళ్ళ వూసులో"

పెరట్లో ముద్ద బంతి చూపి
"ఎనక జనమ బాసలూ ఎందరికీ తెలుసులే" అనుకున్నాను.
వరద గోదారి తల్లి ఒడిలో
ఒదిగిపోతున్న అమ్మాయిగారూ నువ్వూ
అవలీలగా కనిపించారు.

"రంగా! శ్రీ రంగా"

వధ్యస్థలానికి కదలిపోతున్నావు
రాళ్ళు విసురుతున్నారు పామరులు
పాలకడలిలో శేష పాన్పుపై పవ్వళించిన
రంగనాధునికి పఱుగున వెళ్ళి
"రక్షించు మహాప్రభో విప్రనారాయణుని" అందా మనుకున్నాను.

"మొదటి పెగ్గులో నిషా
వేడి ముద్దులో మజా"

మధువు, మదవతులతో మత్తెక్కివున్నావు నువ్వు
కడివెడు పుల్లమజ్జిగ త్రాగిన ముఖం పెట్టాను నేను
రంభను చూపిన కనులతో రత్తమ్మను చూడలేను
గంధర్వ గానం వినిన చెవులతో నక్కల అరుపులు వినలేను.
అమృతం సేవించిన నోటితో ఆముదం సేవించలేను.

నీలో నాలో వెల్లివిరియాలి వసంతం మళ్ళీ
నిను జూపి గర్వపడాలి నేను మళ్ళీ
నడు ముందుకు,
పూరించు విజయశంఖం..........లేకున్న

మిగిలివున్న మంచిని మాపు జేయక
హాయిగా ప్రశాంతిగా
వెళ్ళిపో! నాగేశ్వర్రావ్ వెళ్ళిపో!

— ఈశ్వర్, భీమవరం.

ఎడిటర్స్ మెయిల్

టి. బాబాసాహెబ్-గుంటకల్.

కాగడాశర్మ నాగేశ్వర్రావు దగ్గర లంచం తింటున్నాడు. అందుకని ఎక్కువ పొగుడుతాడు అంటున్నాడు నా స్నేహితుడు. ఏమంటారు బాబూ?

కళ్ళున్నవాడూ కాగడా చదివేవాడూ అనడామాట! యిప్పుడే ఐ నీడ్ ఎంకరేజ్‌మెంట్. మీరు నన్ను మరీ యిబ్బంది పెట్టేస్తున్నారు మీ విమర్శలతో అని నాగేశ్వర్రావు అంటున్నాడు. మంచి మానవుడికి కష్టం కలుగుతున్నా పూర్వపుటౌన్నత్యాన్ని భవిష్యత్తులో ఆశించి విమర్శిస్తున్నాము. అందుకు విచారిస్తున్నాము కూడా!

ప్రేమనగర్‌పై మీ అభిప్రాయం?

రివ్యూ చదవండి! టెక్నికల్ వేల్యూస్‌లో తప్ప కథనంలో రామానాయుడేనాడు శ్రద్ధ కనబర్చాడు గనుక! అదొక్కటే నా విచారం!

ప్రస్తుతం మీ మంజుల ఏ ఏ చిత్రాల్లో నటిస్తోంది?

ఆ లిష్టుకీ పత్రిక చాలదు! నెంబరెంత చెప్పమంటే ఆమెకే సాధ్యం కాదీనాడు!

జి. వాసు-రాయఛోటి.

కృష్ణ పప్పులో కాలేశాడు! మోసగాళ్ళకు మోసగాడులో టెర్లిన్ టెరికాటన్ వాడారు. ఇంగ్లీషు వాళ్ళూ ఫ్రెంచివాళ్ళూ భారతదేశాన్ని కబళించే కాలంలో ఆ గుడ్డ వుందా?

ఆ కాలంలో కృష్ణ మాత్రం వున్నాడా నిజం చెప్పండి! యీ కాలం వాడు గనుక ఆ కాలం బట్ట దొరకలేదు!

ఎం. ఎల్లయ్య-మిట్టపల్లి.

ఇంతకూ మీ మనస్తత్వం ఏమిటో నాకర్థం కావడంలేదు శర్మాజీ?

నా కర్థమయి యేడిచింది గనుకనా మీకు చెప్పడానికి!

మీ జవాబులకోసం పత్రిక రూపాయి అయినా కొంటాం. ఏమంటారు?

ఆ జవాబులు యివ్వడానికి నేను ఒక రాత్రికి నూటయిరవై ఖర్చుచేస్తున్నాను. దానికేమంటారు! సరుకు విలువ ఎప్పటికీ తరగదు!

దర్శకుడు పి. సి. రెడ్డిపై మీ అభిప్రాయం?

ఇంతవరకూ అలాటిదేమీలేదు!

మీరెప్పుడైనా సూర్యకాంతంతో ఘర్షణ పడ్డారా?

నేనేలాటి కొత్త పిక్చరూ తియ్యటం లేదు. కొత్త నిర్మాతనూ కాను. నాతో ఆవిడకేముంటుంది గనుక ఘర్షణ పడడానికి! పోనీ పడుచుపిల్లా అనుకుంటే అదీ కాదు. అలాటి కూతురూ లేదు!

వై. కృష్ణప్ప-చదుం.

ఎక్కడా దొరకని సంతృప్తి కాగడాలో దొరుకుతుంది. ఎందుకోసం తృప్తికలుగుతోందో చెప్పండి చూద్దాం?

మన రాతల్లో మొగమాటం వుండదు. భాషకు తడుముకోవడం అంతకంటె వుండదు. సభ్యత పేరుతో మసిపూసి మారేడుకాయ జవాబులివ్వ లేను! అవన్నీ మీకు కావాలి! నేనిస్తున్నాను. మరొకడు లేడు. అంతే!

మీ రచనల్ని బట్టి మీరు నాగేశ్వర్రావు అభిమాని కాదని రూఢిగా తేలుతోంది. ఏమంటారు?


అదే నా దురదృష్టం. డ్యూటీకీ మనస్సుకీ మధ్య నలిగి చస్తున్నాను! అదే ఆయనకు నామీద వున్న సానుభూతి కూడా!

ఎస్. మహమ్మదాలీ-గుంతకల్.

ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి రాజీనామాపై మీ అభిప్రాయం?

తప్పదు! సంజీవరెడ్డికీ చెన్నారెడ్డికీ పట్టిన గతే ఆయనకూ పట్టింది. నామరూపాలు లేకుండా పోవడానికిది నాంది! ప్రజాభిమానంతో బ్రతికే ఏ ప్రముఖ రాష్ట్రనాయకుణ్ణీ పైనుండనిచ్చింది గనుక మన కేంద్రం!

నేటి యువకులు నాగేశ్వర్రావులా యువతులు వాణిశ్రీలా తయారౌతున్నారు వేషభాషల్లో. మరి మీ రెలా తయారౌతున్నట్టు?



మగవాడికి లక్ష ప్రోబ్లెమ్స్ వుంటాయి. గుమ్మడిని ఏ ప్రోబ్లెమ్స్ తింటున్నాయో మనకు తెలియదుగాని మరచి పోవడానికేదో కాస్త తెచ్చుకున్నాడు. అడ్డు పడకపోతే ఆడ తనానికే ముప్పనుకుంటుంది ఆడది! చూద్దాం—యీ సంఘర్షణలో జమున గెలుస్తుందో గుమ్మడే గెలుస్తాడో! శ్రీ పి. ఎస్. రాజు కళాత్మకంగా మలచిన మంచి చిత్రం "పవిత్ర హృదయాలు"లో ఒక చక్కని సందర్భం!

రసికులైన వాళ్ళకి వేషం దేనికి—భాష దేనికి? ఆడదాని క్కావలసింది బలం—మగాడిక్కావలసింది ఓపిక! ఆ రెండూ వున్నవాడికి యిమిటేషన్ డ్రెస్సే కాదు మామూలు బట్టలు కూడా శుద్ధవేస్టు! అది నా నమ్మకం. అలాగే వుంటున్నాను!

ఇబ్రహీంబాషా, విజయవాడ

నేను అయిదేళ్ళనుంచి పెళ్ళయిన ఒక యువతితో సంబంధం కలిగియున్నాను. రెండేళ్ళకు ముందే ఆమెకూడా మీ మంజులలాగే సోషలిష్టు అని తెలిసింది. తేలింది. ఏం చెయ్యాలి? సంబంధం త్రెంచుకున్నాను. కాని యిప్పటికీ ఆవిడే బలవంతం చేస్తోంది. ఏం చెయ్యను?

ఈ కాలపు సోషలిష్టుల్ని తృణీకరించకూడదు. ఓపికుంటే సై అనండి. లేదా అసమర్థుణ్ణని కాళ్ళు పట్టుకోండి. ఏదీ చెయ్యకపోతే వాళ్ళు మిమ్మల్ని ఒదలరు. సందు చివర చీకట్లో చితగ్గొట్టిస్తారు కూడా సాటి ప్రియులచేత! నా రీడర్ బాగుండాలని నేనాశిస్తాను. కనుక బాబ్బాబూ! కాదనకండి!!

హెచ్. హనుమంతరెడ్డి, గుంతకల్లు

రామారావు చిత్రాలు బోరుకొట్టేస్తున్నాయి. కృష్ణ వందరెట్లు నయం. ఏమంటారు?

నిన్నటిదాకా మీలాటి వేలాదిమంది కృష్ణను కూడా అలాగే అన్నారు. యీ బోరు మాటలు నేను స్వీకరించలేను. రేపు మళ్ళా రామారావు పిక్చరొకటి వంద రోజులాడితే ఆహా! ఓహో! అంటారు మీరే! టెంపరరీ పరిస్థితుల్ని పురస్కరించుకుని ఎవర్నీ చిన్న బుచ్చకూడదు. కాలం ఒకలా వుండదు!

శ్రీమంతుడు అదృష్ట జాతకుడు చిత్రాల్లో ఏది ఎక్కువ కలక్టు చేసినట్టు?

దొందూదొందే! పెద్ద తేడా ఏమీలేదు!

సుంకరరామారావు, ఎలమంచిలి

మీ గురువు కృష్ణ గురుపత్ని విజయనిర్మలా విడిపోయారని వదంతి. నిజమేనా?

అది కొంతమంది విష్ ఫుల్ థింకింగ్! రెండు పెగ్గులుపడ్డ తర్వాత విడిపోయారనే చెప్పుకుంటూ వుంటారు! అదో మనస్సంతృప్తి వాళ్ళకి. నమ్మకండి!

వాణిశ్రీకి వివాహం అయిందా?

ఎడిటర్స్ మెయిల్

లేదు. బేటరీ ఫాక్టరీ పెట్టిందట!

యం. వి. రమణమూర్తి. వైజాగ్
కాగడా ఎంత గొప్ప పత్రికైనా పట్టుమని పదిహేను నిమిషాలు కూడా పట్టడం లేదు చదవడానికి. యీ మాత్రం దానికి 60పైసలెందు కనిపిస్తోంది. అందుచేత ఆరుగురు స్నేహితులం కలిసి పదేసి పైసలు వేసుకుని కొనుక్కుంటున్నాం. ఇది చాలా ఎకనామికల్‌గానూ ప్రోఫిటబుల్‌గానూ వుంది. ఎలా వుంది మా అయిడియా?

అన్నప్పుడూ అచ్చిరాదు ఆ కొలాబిరేషన్. ఇలాటి అయిడియాలకుపోయే మా వాడొకడీ మధ్య సిఫిలిస్ తగిలించుకు చక్కా వచ్చాడు. తర్వాత అయింది ఒక వంద ఖర్చు! యెందులో అయినా సింపుల్‌గా స్వంతంగా వ్యవహరించడమే మంచిది!

వై. కె. మూర్తి, విజయవాడ
గత కాగడాలో సినీ ఎడ్వర్టయిజుమెంట్సు బాగానే వున్నాయి. కాగడా ఘనతను నిర్మాత లిప్పుడిప్పుడు గుర్తిస్తున్నారనుకోవచ్చునా?

ఎవరెవరు పేమెంట్స్ యిస్తారు—యివ్వగలరు అన్నది కూడా ఆలోచించండి మరి! అడ్రస్సులులేని నిర్మాతలూ చెల్లని చెక్కులూ అయిదారేళ్లుగా మూలుగుతున్నాయి నా డ్రాయర్లో! అనుమానం కలిగితే చాలు అవి స్వీకరించడం లేదిప్పుడు నేను. ఆస్పేస్ రీడర్‌కి యివ్వవచ్చును కదా!

తారలకు వంట చేయడం వచ్చా?

ఆ! నిప్పుల్లో పెట్టకుండానే అప్పుడప్పుడు కాలిన వంకాయల్లా తయారౌతుంటాయి నిర్మాతల ముఖాలు! కారం వెయ్యకపోయినా కడుపులు పాడౌతూ వుంటాయి వాళ్ళకి!

స్విమ్మింగ్ దుస్తుల్లో సావిత్రిని చూడాలని వుంది. యీ ఆశ నెరవేరాలంటే ఏం చెయ్యాలి?

డబ్బు తీసుకొచ్చి మా మంజులతో అలాటి సీను చూసుకోండి. సావిత్రి కాదు గదా దేవికతో కూడా మీ కలాటి సంతృప్తి లభించదు. నేను గ్యారంటీ! వెంటనే ఫాంటు మార్చుకోవలసి రావడం తదుపరి విజయాలకు నాంది అన్నది మీకు తెలుసుగా!

మన తారలు పుణ్యదినాల్లో ఉపవాసాలుంటారా?

తప్పదు మరి మూడు రోజులు ఎబార్షన్ కార్యకలాపాల్లో వున్నప్పుడు! అందుకే కదా సగం మంది సడన్‌గా ఎండిపోతూ వుంటారు!

కె. జనార్ధన గుప్త—ఆదోని.
శ్రీకృష్ణ సత్యకు కోటి రూపాయలు ఖర్చయిందని పుకారు. నిజమేనా?

మోసగాళ్ళకు మోసగాడు చిత్రానికి ఎనిమిది లక్షలు ఖర్చయిందని నేనంటే నన్నుతిడుతూ వుత్తరాలురాశారు పాతిక లక్షలయిందనే పాఠకులు! ఏం చెప్పను! ఎవరిష్టం వాళ్ళది. యిష్టమున్నచోట గొప్పలు చెప్పుకోవడం సహజం! నా కలాటి సద్బుద్ధులు లేవు!

జమున మరీ డల్ అయిపోయింది. నాగేశ్వర్రావు పోపొమ్మన్నట్టేనా?

ఆయన ఏదీ తన నోటితో అనడు. నిర్మాతలు బుక్ చెయ్యాలిగదా!!

నాగేశ్వర్రావుకీ రామారావుకీ మీరైనా చెప్పకూడదా యిక రిటైర్ అవమని?

నాగేశ్వర్రావుకు చెప్పగలను. కాని రామారావుకి చెప్పలేను. కొట్టచ్చు! కొట్టించవచ్చు!! నాగేశ్వర్రావు అలాటివేమీ చెయ్యకుండానే అటునుంచి బుద్ధి చెప్పగలడు! మనకెందుకు—యిద్దరికీ ఏనుగుల్లాటి నిర్మాతలుండగా!

శర్మాజీ! మీకు లక్షరూపాయలు లాటరీ వచ్చిందనుకోండి. ఏం చేస్తారు?

ఏం చెయ్యడానికి సరిపోతుంది గనుక బోడి లక్ష! కీలర్‌ను తేగలదా? జాక్విలిన్‌ను సాధించగలదా?

విజయనిర్మల—బెల్లంపల్లి.
మీరే ప్రధానమంత్రి అయితే బంగ్లాదేశ్ సమస్యను ఎలా పరిష్కరిస్తారు?


సమస్య బంగ్లాదేశ్ దాకా వచ్చేదికాదు. గత పాకిస్తాన్ వార్‌తోనే ఎండ్ అయి వుండేది!

కాగడా అంతా సెక్సుమయం. చదవద్దు. అంటున్నాడు నా మిత్రుడు. ఏం చెయ్యను?

మానెయ్యండి. పదునున్న చాకు తీసుకుని మొదలుకు కోసేసుకోండి! పోతే మీ పేరు చూస్తే ఆడపేరు. "అంటున్నాడు నా మిత్రుడు" అంటున్నారు! అడా మగా అని అనుమానం కలిగించే మీకు సెక్సు ఒక సమస్యా! మా నాయనే!!

ఎం. వెంకటేశ్వర్లు—చాలకుర్తి.
కాగడాలో విమర్శలూ సంచలనమూతప్పితే తయారౌతున్న చిత్రాల వార్తలంతగా వుండవు. దయచేసి యికముందు అలాటి వార్తలు ప్రచురిస్తారా?

ప్రచురించను. అవి కావలిస్తే దినపత్రికలూ వాటి వారపత్రికలూ సినిమా రంగాలూ చదువుకోండి! నలుగురిచ్చే దానికి భిన్నమైన ఘాటైన వెరైటీ మనది! అది కావలసిన వాళ్ళకే యీ పత్రిక!



ఇలాటి భేషజాలే మానేయ్యాలి శోభన్‌బాబు. పిట్టంతపిల్ల నెత్తుకుని గామాలా పోజులు పెడితే ఎలా! మొన్న మొన్నటిదాకా కాగడా శర్మ ఒళ్ళో కూర్చోపెట్టుకుని సినిమాలు చూపించలేదూ ఆ పిల్లకు? అదో పెద్ద బల ప్రదర్శన అనుకున్నాడా? అయినా చూద్దాం. యీ తమాషా ఏమిటో "కిలాడీ బుల్లోడు"లో!

కె. జలంధర్—ఇల్లెందు.
మీరు మీ కాగడాలో వచ్చే లాభాల్లో కొంత భాగాన్ని బిచ్చగాండ్ల నిధికి వినియోగించాలనుకుంటున్నారా?

లేదు. పత్రిక డబ్బు పత్రికకు సరిపోగా నేనే ఎలా సంపాదించుకోవాలా నాకోసం అని బయట తిరుగుతున్నాను. అప్పుడప్పుడు సిగ్గులేకుండా స్నేహితులిచ్చేదే సేవిస్తున్నాను!

కృష్ణ విజయవాడలో స్టుడియోకు మిమ్మల్ని శంఖుస్థాపన చెయ్యమంటే సంతోషిస్తారా?

అంత స్వార్థపరుణ్ణి కాను—అల్పుణ్ణీ కాను. ఆదుర్తిచేత చేయించకపోతే అతణ్ణి సహించబోను!

బ్రహ్మానందరెడ్డి దిగిపోయాడు. ఇక నాగేశ్వర్రావు సినిమాలకు బంగారునంది లభించడం కష్టమనుకుంటా! ఏమంటారు?

బ్రహ్మానందరెడ్డి ముసలివాడు. రానున్నవాడు తప్పకుండా అంతకంటే యువకుడై వుంటాడు. అమలాపురం సుబ్బలక్ష్మిని నేనూ, నాగేశ్వర్రావును ఆయనా కాదనడం కష్టం! బంగారునంది నాగేశ్వర్రావుదే!

"నూతన నటీనటులకు సదవకాశం. 10 రూ. లు. పంపించండి" అని మీరూ ఓ ప్రకటన వెయ్యకూడదూ? డబ్బు సంపాదించడానికి చాలామంది చేస్తున్నదేగా యిది?

రోజూ పదో పాతికో నేనిచ్చే దానాలు ఎలాగూ నాకు తప్పవు. నా కెందుకా ఖర్మ! నాలుగు కథల్లో కోడిగ్రుడ్డుకి యీకలు పీకుతూ కూర్చుంటే నాడబ్బు నాకొస్తుంది! కష్టార్జితంతో బ్రతికే జీవితం నాది!

తారాశశాంకంలో చంద్రునిలా మీరు మైకంలో తప్పుడడుగులు వెయ్యకండి. ఏమంటారు?

తారను సినిమాల్లో చేర్చేస్తే బృహస్పతి మన కాళ్ళదగ్గర పడుంటాడు. లౌక్యం తెలియని అమాయకుడు చంద్రుడు! మనకేం ఖర్మ!!


రానున్న బేలట్స్‌లో కృష్ణకూడా ఉత్తమ నటుడుగా ఎన్నిక కావచ్చునా?

నన్ను ఓటెయ్యమంటే కృష్ణకే వేస్తాను యీ సంవత్సరం. మోసగాళ్ళకు మోసగాడులో అతడు చేసిన దాంట్లో అణుమాత్రం రిస్కు చేశారా మన బొబ్బిలి యుద్ధం హీరోలూ పల్నాటి యుద్ధం హీరోలూ? గుండెలమీద చెయ్యి వేసుకుని నిజం చెప్పండి! మంచిని మంచిగా ఒప్పుకోవడం మెచ్చుకోవడం సజ్జన లక్షణం! అల్పుల్ని నేనెప్పుడూ కేర్ చెయ్యలేదు!

కె. తిరుపతయ్య, ఇల్లెందు
మీరే ఒక అమ్మాయిని ప్రేమించాలను

(తరువాయి 13 వ పేజీలో)

ఘంటసాలవారి సన్మాన గాథ:



శ్రమ తప్పితే పదునులో వున్న ఆడపిల్లకు ఫలితం అంతగా చిక్కదు బొజ్జున్న మగవాళ్ళ దగ్గర. అయితే మిడతంబొట్లులో రమాప్రభ ఎందుకంత లాలన చూపించిగుండెలకు హత్తుకుంటోందో మనం ఆ చిత్రం చూస్తే తప్ప నిర్ణయించలేం!

"అఖిలాంధ్ర హృదయం మన ఘంటసాల. వారిని గురించి కొత్తగా చెప్పేదేముంటుంది? వారు కొద్దిరోజులలో విదేశ పర్యటన సాగించబోతున్న శుభ తరుణాన మా సింహపురి జిల్లా తరపున వారికి చంద్రునికో నూలుపోగు సామెతగా అత్యంత ఆత్మీయంగా ఈ సన్మాన సంబరంలో వొక పర్సును బహూకరించనున్నామని తెలియజేయడానికి ఎంతయినా గర్వపడుతున్నాము. ఉడతా భక్తిగా సేకరించిన ఈ కొద్ది మొత్తాన్నీ హృదయపూర్వకంగా స్వీకరించవలసినదిగా కోరుతున్నాము. నిజానికి వారి విద్యత్తూ, పాండిత్యప్రకర్షణ వెలకటలేనిది. ఇపుడు మేము సమర్పించే ఈ కానుక కేవలం వారిపట్ల మాకున్న అభిమానానికి, ఆత్మీయతకు ప్రతీక మాత్రమే!" అంటూ ఆగస్టు 22-వ తేదీ ఆదివారం సాయంత్రం దాదాపు ఎకరం మేర వున్న సువిశాలమైన నెల్లూరు వెంకటగిరిరాజావారి కళాశాల ఆవరణలో వేలాది రసిక జనావళి సమక్షంలో స్థానిక జిల్లా పరిషత్ ఆధ్వర్యములో శ్రీ ఘంటసాలకు జరిపిన అఖండ సన్మాన సందర్భంగా సభకు అధ్యక్షత వహించిన నగర ప్రముఖులు శ్రీ రేబాల లక్ష్మినరసారెడ్డి తమ కృతజ్ఞతను ప్రకటించుకున్నారు.

అనంతరం పది వేల రూపాయల పర్సును సింహపురిజిల్లా తరపున శ్రీ ఘంటసాలకు బహూకరిస్తూ సభావేదిక నలంకరించిన ఆంధ్రప్రదేశ్ మంత్రివరేణ్యులు శ్రీ ఆనం సంజీవరెడ్డి తమ సహజ ధోరణిలో "తమ విదేశ పర్యటన ద్వారా తెలుగుదేశ సంగీత రీతులకు మన ఘంటసాల ప్రతినిధిగా దేశదేశాల చరిత్ర స్మరించే విధంగా మహోజ్వలంగా భాసించాలనీ, తెలుగు సంస్కృతిని ప్రముఖ దేశాలలో అపూర్వంగా చాటిచెప్పాలనీ అందుకు భగవంతుడు ఆయన అభిమాన ప్రజల ఆదర్శపూర్వక ఆశీస్సులు ఆయనకు అమితంగా లభించి పర్యటన దిగ్విజయం కావాలని హృదయపూర్వకంగా ఆకాంక్షిస్తున్నాను" అంటూ తమ ఆత్మీయమైన ఆశాభావాన్ని సభాసదుల సుదీర్ఘ హర్షామోదాల మధ్య ప్రకటించారు.

"నేను జన్మించింది కృష్ణా జిల్లా అయినా కూడా నన్ను పారిశ్రామికుడిగా తయారుచేసిన ఘనతలో చాలా భాగం నెల్లూరు వాణిజ్య ప్రముఖులకు చెందుతుంది అని చెప్పడానికి నేను ఎంతయినా ఆనందిస్తున్నాను. కాగా నేను విదేశ పర్యటనకు తరలివెళ్ళేవేళ నాకు జరిగిన మొదటి సన్మాన ఖ్యాతి నెల్లూరు పౌరులదే కావడం నాకు అమితానందాన్ని కల్గిస్తున్నది. చిరకాలం ఈనాటి ఈ వేడుక నా స్మృతిపథాన్ని అంటిపెట్టుకునే వుంటుంది. పాతిక సంవత్సరాలుగా ఈ రోజుకు 9,600 పాటలు పాడి, 105 చిత్రాలకు సంగీత దర్శకత్వం నిర్వహించిన నాకు యీనాటికి దేశదేశాల మధ్య పర్యటించి నేనేమిటో తెలుసుకోవాలనే తపన ఆవేదన హృదయంలో అధికమైంది. అందుకే ఈ ప్రయత్నం. పర్యటించే దేశాల నడుమ తెలుగు సంగీత ధోరణుల విశేషతను యినుమడింపజేయడానికి నా కంఠంలో వూపిరి వున్నంతవరకూ, జీవం పరవళ్ళు తొక్కినన్నిక్షణాలూ శాయశక్తులా కృషి చేస్తాను. నా ఈ విశ్వాసానికి పట్టుదలకు నా ఆంధ్రప్రజల ఆశీస్సులూ నా ఆరాధ్య దైవం తిరుమలగిరివాసుని కృపాకటాక్షం లభిస్తాయని మనఃపూర్వకంగా నమ్ముతూ భారతదేశపు గడ్డనుండి విదేశాలకు ధైర్యంగా అడుగులు వేస్తున్నాను" అంటూ తనకు జరిగిన అపూర్వ సత్కారానికి సన్మాన గ్రహీత ఘంటసాల పులకిత కంఠస్వరంతో చెమర్చిన నేత్రాలతో తమ కృతజ్ఞతను ప్రకటించుకున్నారు.

ఈ సన్మాన కార్యక్రమానికి ముందు జిల్లా పరిషత్‌వారి ప్రత్యేక హ్వానాన్ని పురస్కరించుకుని నెల్లూరు విచ్చేసిన ఈ లేఖకుడు జిల్లాపరిషత్‌వారి గెస్టహవుస్‌లో ఘంటసాలను కలుసుకున్న సందర్భంగా వారి విదేశపర్యటన వివరాలను గూర్చి ముచ్చటించిన ముఖ్య విషయాలు దిగువ పొందుపరుస్తున్నాను.

ప్ర: మీరు ఏక్చువల్‌గా విదేశపర్యటన ఎప్పుడు ప్రారంభిస్తున్నారు?

జ: మొదట్లో సెప్టెంబరు ఎక్స్‌పెక్ట్ చేశాను. అయితే ఆ దేశాలవారు ముందు ఏర్పాట్లకోసం రెండు వారాల వ్యవధి కోరి వుండడంచేత అక్టోబరు మొదటివారంలో బయలుదేరడానికి సన్నాహాలు ఆరంభించాము. నవంబరు దాటితే చలిదేశాలు కనుక వాతావరణం బాగుండదు కనుక రావడం, పోవడం నవంబరు ఆఖరు లోపలే జరిగిపోవాలి మరి.

ప్ర: మీ పర్యటనకాలం, దర్శించాలనుకుంటున్న దేశాలూ తెలియజేయగలరా?

జ: దాదాపు మాసం రోజులపాటు ఫ్రాన్సు అమెరికా జర్మనీ కెనడా ఎడింబరో లండన్ ఇంగ్లండ్ న్యూయార్క్ దేశాల్లో పర్యటిస్తాము. వాటికి సంబంధించిన ముఖ్య నగరాలలో కచ్చేరీలు చేస్తాను. ఇవికాక అవకాశాన్నిబట్టి మరి కొన్ని దేశాలను కూడా దర్శించవచ్చు.

ప్ర: విదేశాల్లో మీ కార్యక్రమాలకు ఎలాటి ఏర్పాట్లు జరుగుతున్నాయి?

జ: విదేశాల్లోని మన తెలుగువారంతా కలిసి ఆంధ్రా కల్చరల్ అసోసియేషన్స్ పెట్టుకుని వున్నారు. వారంతా మా పర్యటన సందర్భంగా ఆయా దేశాల్లోవారు "ఘంటసాల రిసెప్షన్ కమిటీస్"గా ఏర్పడి నా కార్యక్రమాలకు అమితంగా చేయూతనిస్తున్నట్లు తెలిపారు. వాళ్ళకు నేనెంతయినా కృతజ్ఞుణ్ణి.

ప్ర: విదేశాల్లో మీ కచ్చేరీల ద్వారా సంపాదించేదేమైనా వుందా?


జ: ఉండొచ్చు. ఉండకపోవచ్చు. ఒకవేళ ఏమైనా కలెక్ట్ కావడమంటూ జరిగితే ఆ మొత్తాన్ని నాకు అమితంగా సహకరించడానికి కృషిచేస్తున్న అక్కడి మన "తెలుగు అసోసియేషన్స్" కి విరాళంగా ప్రకటిస్తాను. ఇక వారుగా అభిమానంగా యిచ్చే కానుకలను మాత్రం సంతోషంగా స్వీకరిస్తాను.

ప్ర: మీ పర్యటనకు మీ సహచరులని ఎలా నిర్ణయించుకున్నారు?

జ: స్వదేశీయ సంగీతం అందులోనూ తెలుగు సంగీతమే వారికి వినిపించాలనుకుంటున్నందున దేశీయ వాయిద్యములయిన వీణ తబల వేణువు సితార్ మృదంగం షెహనాయ్ తదితర వాయిద్యగాండ్రను మాత్రమే నా వెంట తీసుకువెడుతున్నాను. మొత్తంమీద పదిమంది దాకా నా సహచరులుండొచ్చు.

ప్ర: ఈ పర్యటనలో ఒక వ్యక్తికి సగటున ఎంత ఖర్చు అవుతుందో చెప్పగలరా?

(మిగతా 19 వ పేజీలో)



ఎంత ముసుగులో వున్నా ముఖమే మూసేసుకున్నా క్రింద కనిపిస్తున్న పొంగుల్ని బట్టి ఆమె రమాప్రభ అని సులువుగానే గుర్తుపట్టవచ్చు! ప్రేమనగర్‌లో కె. వి. చలం అసలు చపాతీలకు బదులు మరి దేనికో ప్రాధేయపడుతున్నాడు!

కళాహృదయాల కమ్మని కల : నాట్యక






బాల్యంలో సంగీత పరిజ్ఞానం లేని వయస్సులో తాళజ్ఞాన మెరుగని దశలో. కొంతమందికి సంగీతం కదిలించి ఆట లాడిస్తుంది. ఏదో ఆవేశం వారిని— పరవశమందించి తమకు తోచినబాణీలో చేతులు తిప్పుతూ కాళ్లాడిస్తూ కళ్లు కదలిస్తూ ఆ పాట కనుగుణంగా హావభావాలను ప్రకటిస్తున్నట్టు నృత్యం చేయిస్తుంది. ఆ కదలికకు వ్యాకరణం లేదు—ఛందస్సు లేదు—నాదం హృదయాన్ని పరవశింప చేయగలదు ఉత్తేజపరచగలదు అని మాత్రమే మనకు అవగతమవుతుంది పసి వారిలో యిట్టి సంచలనం చూచినప్పుడు!

కళ్యాణి అసలు పేరు రాజరాజేశ్వరి. ముద్దుగా అందరూ రాజ్యం అని పిలిచే వారు. ఆమె పసిప్రాయంనుండీ కృష్ణ భక్తురాలు—కృష్ణుణ్నే మనస్సులో నిలుపుకుని ఆమె సంగీతం వినిపిస్తే చాలు నృత్యం చేస్తుండేది—ఆమెలో భావావేశం చూసి తలిదండ్రులామెకు నృత్యంలో శిక్షణ నిప్పించారు. రాజమండ్రీలో ఆమె శ్రీనివాస్‌గారివద్ద భరతనాట్యం నేర్చుకున్నది.

చిరుతప్రాయంలో ముచ్చటగా సర్ప నృత్యం, నెమలి నృత్యంవంటి అంశాలను నేర్పుగా చేస్తూయుంటే ముచ్చటపడి పుర ప్రముఖులూ, అభిమానులూ యీ ప్రతిభ మద్రాసు సినిమా పరిశ్రమలో మరింత వినియోగపడగలదని ఆమె తలిదండ్రులను మద్రాసు తరలిపోవలసిందని ప్రోత్సహించారు.

సినిమా పరిశ్రమలో ప్రవేశించాలనే తలంపుతో మద్రాసు తరలి వచ్చిన కుమారి కళ్యాణికి సాదరంగా స్వాగతం చెప్పినది 'కాగడాయే!' "కళ్యాణి"కి తొలుదొల్త సినిమా పరిశ్రమలో సరియైన ప్రోత్సాహం లభించ లేదు. ఆమెకు ప్రాధాన్యతగల పాత్ర నిచ్చిన చిత్రం పూర్తికాకుండానే నిలిచిపోయింది. అయినా ఆమె నిరుత్సాహం చెందలేదు. సమధికోత్సాహంతో రంగ స్థలంమీద తన ప్రతిభ ప్రదర్శించుకుని జోహారులందుకునే ప్రయత్నం చేసింది. గుంతకల్లు నాటిక, నాటిక పరిషత్తులో ఆమెకు "చీకటి తెరలు" లో ధరించిన ప్రధాన పాత్రకు ఉత్తమ నటిగా ఎన్నిక చేశారు. తరువాత మద్రాసులో మ్యూజిక్ ఎకాడమీలో ఆమె చింతామణి నాటకంలో చింతామణి పాత్ర ధరించి బహుముఖ ప్రశంసల నందుకున్నది. దక్షిణ భారత వైశ్య సంఘం వారి నాటక ప్రదర్శనాల్లో నాయకి పాత్రలు ధరిస్తూ క్షణం వ్యర్థం చేయకుండా ఎల్లప్పుడూ కళారంగానికి చేరువగా యుండే ప్రయత్నం చేస్తూ యుండేది.

ఒక ప్రక్క నాటకరంగంలో కృషి కొనసాగిస్తూ ఆమెతోబాటే అప్పట్లో కృష్ణ కృష్ణంరాజు కూడా ప్రయత్నాలు చేస్తూ యుండేవారు. ఆమె కూచిపూడి నృత్యం నేర్చుకునేందుకు శ్రీ వెంపటి చినసత్యం శుశ్రూష చేయసాగింది. సహజంగా నృత్యం అంటే మొదటినుంచీ ఆసక్తి ఎక్కువేమో ఆమె ఆ వ్యాపకంలో పూర్తిగా నిమగ్నురాలయిపోయింది. అనతికాలం



వంకర తిరిగిన జరీ అంచులో కోటి నాగులు బుసలు కొడుతున్నాయి. పిరుదుల క్రిందకు సెల
వేల ఓల్టుల కరెంటు నల్లనల్లగా జిగేలుమంటోంది. మలచుకుంటే ఎంతమంచి ముఖం కాగలద
ఇద్దరు వెడితే పదిమంది వెడతారు. వెంటబడతారు. లేదా ఒక్కడూ అటుచూడడు! అదీపరిశ్రమ
ష్యత్తును. ఇంత నర్తకి కాగలింది ఆమాత్రం తార కాకపోదు! "అమాయకుడు"లో పట్నంలో
సుందరిగా ఎందరి మెప్పో పొందింది. ఎందువల్ల? ఆ చిత్రంలో అందర్నీ ఆకర్షించిన ఘట్ట
సనులో మెలగే నిర్మాతలు ఒక్కసారిగా ముందుకు రావడం కష్టం. అయినా

ం : నాట్యకళావిశారద కుమారి కళ్యాణి



గులు బుసలు కొడుతున్నాయి. పిరుదుల క్రిందకు సెలయేరులా ప్రహించిన వాలు జడలో పది
మంటోంది. మలచుకుంటే ఎంతమంచి ముఖం కాగలదన్న శ్రద్ధా ఓపికా నిర్మాతలకు లేదు!
టబడతారు. లేదా ఒక్కడూ అటుచూడడు! అదీపరిశ్రమ! ఆశిద్దాం మరికొన్నాళ్లు కళ్యాణి భవి
మాత్రం తార కాకపోదు! "అమాయకుడు"లో పట్నంలో సాలెబండ పాటకు నర్తకిగా నిండైన
ఎందువల్ల? ఆ చిత్రంలో అందర్నీ ఆకర్షించిన ఘట్టమే గదా అది! ప్రముఖ తారల కను
తలు ఒక్కసారిగా ముందుకు రావడం కష్టం. అయినా రాకపోరాక రోజున!

లోనే ఆమె శ్రీ వెంపటి చినసత్యం వద్ద నేర్చుకోగల ముఖ్యాంసాలను నేర్చుకున్నది.

శ్రీ ఎం. జి. ఆర్ ఎం. ఆర్ రాధావల్ల గాయపడ్డ రోజులవి. ఎం. జి. ఆర్. కోలు కున్నాడు. కాని ఎం. ఆర్. రాధాపై విచారణ కోర్టులో జరుగుతూనే యున్నది. కుమారి కళ్యాణి రంగ ప్రవేశం చేసేందుకు ఒక సుదినాన్ని ఎన్నుకున్నది. ఎం. జి. ఆర్. ను ముఖ్య అతిధిగా యుండమని కోరడమైనది. ఆయన ఎం. ఆర్. రాధా విచారణ ముగిసిన అనంతరం కాని బహిరంగంగా తాను ఏ సభలోనూ పాల్గొన రాదని అన్నారు. తదనుగుణంగానే తేదీ మార్పుచేసి ఎం. జి. ఆర్. సమక్షంలో ఆమె తన ప్రతిభా విశేషాలను ప్రప్రధమంగా ప్రదర్శన చేసింది. ఎం. జి. ఆర్. అచ్చెరువందిపోయాడు. ఆయనకు కూచిపూడి నృత్యరీతి అంటే ఏమిటో తెలియదు. కళ్యాణి అభినయ కౌశలం అనన్య సాధ్యమైనది. సభాసదులను ఆమె భామాకలాపంలో సత్యభామగా తన వయ్యారం, హొయలు తీవి, దర్పంతోనూ, కృష్ణలీలా తరంగంలో గోపికగా భక్తి భావంతోనూ సమ్మోహితులను చేసింది! రంగస్థల ప్రవేశంనాడే ఆమె ఎం. జి. ఆర్ వంటి కళాకారుని మన్ననల నందుకుని బంగారు పతకాన్ని బహూకృతిగా బడిసి తన గురువుకుకూడా జరీశాలువ బహుకరించబడేట్టు చేసింది!


శాస్త్రీయ నృత్యంలో అందరి మెప్పు పొందిన కళ్యాణికి ఉడుపి రసజ్ఞ మహా సమ్మేళనం వారి పిలుపు వచ్చింది. 12 సంవత్సరాల కొకమారు శ్రీ కృష్ణ దేవాలయంవద్ద ఈ మహా సమ్మేళనం జరుగుతుంది. ఆ సందర్భంలో ఆమె రుక్మిణీ కళ్యాణం నృత్య నాటకంలో రుక్మిణిగా నర్తించి పీజావూర్‌మట్ స్వామీజీ ఆశీర్వచనాన్ని బహూకృతిని పొందగలిగింది. ఆంధ్రప్రదేశ్‌లోని ముఖ్య దేవళాలన్నిటిలోనూ కళ్యాణి నృత్యం చేసింది. ప్రముఖ కళా సంస్థలనదగు కనకదుర్గ కళాసమితి విజయవాడ, త్యాగరాజ గాన సభ ఏలూరు భారతీ గాన సభ విశాఖపట్నం, త్యాగ భక్త సభ బరంపురంలలో ఈమె నృత్య ప్రదర్శనాలు జరిగాయి 1969 లో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం బడ్జెట్ సెషన్ తరువాత అసెంబ్లీ సభ్యులకు, కౌన్సిల్ సభ్యులకు ఏర్పాటుచేసిన వినోద కార్యక్రమంలో ప్రశంస లందుకున్నది. ఎన్నో విద్యా సంస్థల సహాయార్థం కూడా ఈమె చాలా నృత్య ప్రదర్శనా లిచ్చినది. అనంతపురంలో బాలభవనం సహాయార్థం, విజయవాడలో కాకరపర్తి భావనారాయణ కాలేజి ఓపెన్ ఎయిర్ థియేటర్ సహాయార్థం కూడా ఈమె నృత్య ప్రదర్శనాలు జరిగాయి.

కళ్యాణి శాస్త్రీయ నృత్యాలలో ఎంతటి ప్రతిభా విశేషాలను కనపర్చగలదో జానపద నృత్యాలలోనూ ఓరియంటల్ నృత్యాల లోనూ అంతే చురుకుదనం కనబరుస్తుంది.

కళ్యాణి ప్రాయంలో యున్నది. అందచందాలున్నాయి. ఆకర్షణ యున్నది. ఆమెది చక్కని శరీరాకృతి. మంచి అభినయకౌశల మున్నది. మనిషిలో ప్రాజ్ఞత యున్నది. *







శోభన్‌బాబు క్రింద చూడ్డంలేదు. పైకే చూస్తున్నాడు. కనుకనే కొంచెం కొంచెంగానైనా పైకిపోగలిగాడు! చిత్రకళావారి "కిలాడీ బుల్లోడు"లో జ్యోతిలక్ష్మితో ఒక ఘట్టం!

కోకో కోలా ఉపన్యాసాలు మానండి: కాపీ కొట్టి పాస్ కావాలనుకోకండి:

ఈనాడు విడుదలయ్యే ప్రతి చిత్రమూ చూస్తుంటే ఒకే చెట్టుకు కాచిన కాయల్లాగ కానవస్తున్నాయి. కాని ఆ కాయల్లో ఫలించే వాటికన్నా రాలిపోయేవే ఎక్కువన్న నగ్నసత్యాన్ని ముందు నిర్మాతలు గ్రహించాలి. ఒక భాషలో ఏదో కొంత విజయవంతమైతే చాలు. వెంటనే మన గొర్రె దాటు నిర్మాతలంతా ఎగబడి దాని హక్కులను కొని, పోనీ అదే పద్ధతిలో తీయకుండా నాలుగు కల్పనలు, ఆరు డాన్సులు, పది ఫైటింగులు కలిపి చివరికి ఆ చిత్రాన్ని నామరూపాలు లేకుండాచేసి, ప్రేక్షకుల ముఖాన పడేస్తారు. ముందుగా వారెంతో ఆశించినా, చివరికా చిత్రం అపజయమే పొందుతుంది. పరభాషలో విజయవంతమైన చిత్రాలు మనకు నచ్చుతాయనీ, అపజయం పొందవనీ గ్యారంటీ ఏమీలేదు. నూటికి అయిదో పదో తప్పితే మిగిలినవన్నీ దెబ్బతిన్నవే. ఇలా జరుగుతున్నా మనవాళ్ళు ఇంకా ఆ పద్ధతిని మార్చుకోలేకపోతున్నారు. ఒకప్పుడు మన తెలుగు చిత్రాలు ఇతడు భాషా నిర్మాతలకు ఆసక్తి కలిగించేవి. కాని మన మీనాడు మన కాళ్ళపై మనము నిలుబడలేక ఇతరుల ఎంగిలి కూటికి ఆశించవలసి వస్తోంది. కనీసం మళయాళ పరిశ్రమను చూస్తేనా మన వారికి కనువిప్పు కలగటంలేదు. నిజానికి మంచి కథలకు మనకెన్నడూ కొదవ లేదు. ఎందరో అనుభవజ్ఞులైన రచయితలూ, అందరి అభిమానాన్నీ పొందిన నాటక కథలూ మనకందుబాటులో వున్నవి. పైగా ప్రసిద్ధి పొందిన చరిత్రాత్మక కథలెన్నో కలవు. వీటి సహకారముతో మన తెలుగు పరిశ్రమనెంతో ముందుకు తీసుకుపోవచ్చు. కాని వాస్తవానికి దూరంగా వున్న క్రైం చిత్రాలు, అర్థంలేని జానపదాలు, మొదటినుండి చివరి దాకా రక్తి కట్టించని సాంఘికాలు ఇవే మన వారికి శరణ్యం! కాని సమాజానికీ, విద్యార్థులకూ, దేశానికీ సంబంధించిన చిత్ర మొక్కటి కూడా మన పొలిమేర్లలో కనిపించడంలేదు. జ్యోతిలక్ష్మి తొడలు, విజయలలిత వంపులు వుంటే చాలు. ఆ చిత్రాల లక్షలు సంపాదిస్తుందనే నమ్మకం మన వారిలో నాటుకుపోయింది. ఒకవైపు ఇలాంటి చెత్త చిత్రాలు తీస్తూ, మా చిత్రాలు విజయవంతం కావటంలేదు, ప్రజలు ఆదరించడం లేదు వారి కెలాంటి చిత్రాలు కావాలో మాకు అర్థం కావటంలేదు అని మైకుల ముందు నాలుగు కోకోకోలాలు త్రాగి వుపన్యాసాలివ్వటం అలవాటై పోయింది. తాము నిర్మించిన వేవో పెద్ద కళాఖండాలైనట్లూ, ప్రజలువారికి అన్యాయం చేసినట్లూ మాట్లాడతారుగాని ఫలానా వాటిని ప్రజలు కోరుకుంటారు అనే విషయాన్ని మాత్రం గ్రహించ లేకపోతున్నారు. చెత్తనంతా పోగుచేసి ప్రేక్షకులు కోరుతున్నారు కాబట్టే మేము వీటిని సగర్వంగా వారికి అందిస్తున్నా మంటున్నారు. నిర్మాతలు తీస్తున్నారు కాబట్టే మేము చూస్తున్నామని ప్రేక్షకులూ అంటున్నారు. అసలు నిర్మాతలు చెత్త చిత్రాలు, లంగా డాన్సులూ మానేసి చక్కని వినోదాన్నందిస్తే కాదనే ప్రేక్షకుడెవడు? కుటుంబగాధల్ని ఆదరించలేని సామాన్య ప్రేక్షకులెవరు? ఇలాంటి సమస్యాత్మక ప్రశ్నలకు సమాధానాలు లోగడ విజయవంతమైన చిత్రాలే చెబుతాయి. పరిశ్రమ మారాలి మారాలి అని పేజీలు నిండేలా ప్రచురించే పత్రికలు కూడా నిజాయితీగా ప్రవర్తించాలి. చిత్రం మంచిదైనా, చెడ్డదైనా దాని విలువలను బట్టి గాక ప్రతి చెత్త చిత్రానికీ భట్రాజు పొగడ్తలందజేసే పత్రికలు నిష్పక్షపాతంగా వ్యవహరించడం కూడా చాలా ముఖ్యం. నిర్మాతలు డిస్ట్రిబ్యూటర్లు అందజేసే కాస్తా అందుకుని ఏదో వ్రాస్తే అది ప్రేక్షకులను మోసగించినట్లే అవుతుంది. వున్న నటీనటుల్నే పట్టుకుని, వాళ్ళ చుట్టూ ప్రదక్షిణాలు చేయడం కన్నా నిర్మాతలు తమ చిత్రాలలోకి కొంతమందినైనా క్రొత్త వారిని అన్వేషించడం చాలా అవసరం. పాత నటీనటులు కూడా వారి బిజీ మూలంగా చిత్రంలోని సన్నివేశాలకి అంత ఎక్కువగా ప్రాధాన్యత నీయలేకపోతున్నారు. చిత్రం విడుదల సమయంలో కూడా నిర్మాతలు చాలా జాగ్రత్త వహించాలి. పోటాపోటీలుగా ఒకే వారంలో నాలుగైదు చిత్రాలు విడుదల చేస్తే అది వారికే నష్టమని గ్రహించాలి. చెత్త చిత్రాలను ఇకముందు ప్రేక్షకులు ఆదరించరు. వారికి కావలసిన దేదోవారు ఎన్నుకోగలరు. కాపీ పద్ధతి రూపుమాసిపోవాలి. నటీనటుల ఆరాధనలు అంతమవ్వాలి—క్రొత్త దనానికై అన్వేషించాలి.—యం.కె.ఎస్.చలం.



తాడే కాదు—ఏదైనా సులువుగా తప్పుకుంటుందా తొడలమధ్య. నాట్యతారలు ఎన్ని గమ్మత్తులైనా చెయ్యగలరు. అసలంటూ జరగవలసిన దాన్ని జరగవలసిన చోట జరగనివ్వరు. యిలాటి ట్రిక్కులే వుపయోగిస్తారు! కొరడారాణిలో జ్యోతిలక్ష్మి!

ఎడిటర్స్ మెయిల్

(8 వ పేజీ తరువాయి)

కుంటే ఆ అమ్మాయిలో ఏం చూసి చెప్పండి?

పైనా క్రిందా చుట్టు కొలతలూ చూసి! గుణాన్నిచూసి అని చెప్పడం శుద్ధ భేషిజం! గుణం కూడా కావాలి, కాద నను. కాని పైన చెప్పినవి కూడా జత పడ్డప్పుడే ప్రేమ ఘాటుగా వుంటుంది. గమ్‌బాటిల్ ఫట్టున పగులు తుంది. ఎవరికో అన్నం పెట్టడానికి ప్రేమ అవసరం లేదు. అవసరంకూడా ఏర్పడ్డప్పుడే ప్రేమ ఫాంటు బ్రద్దలు కొట్టుకుని పైకి ఉబుకుతుంది!

కోరాడ సుబ్బారావు, పార్వతీపురం

నెల్లూరు యువతులు కళారాణి చంద్రికా రాణుల హత్యల సమాచారం ఎంతవరకు తేలింది?

ముగ్గురు దొరికారట. యింకో ముగ్గురు ముద్దాయిలు దొరకలేదట. మనం చెబితే వాళ్ళు పట్టుకుంటారు! చెప్పగలరా? అదీ నేటి పదవుల్లోలేని సామాన్యుల బ్రతుకు ఆంధ్ర దేశంలో! సిగ్గు లేక పోతే సరి—ఆంధ్రులమని చెప్పు కుందుకు!

కె. అప్పారావు, భీమునిపట్నం

స్త్రీలు ఎన్ని రకాలు? టూకీగా చెప్పగలరా?

రెండే రెండు రకాలు. ఒక రకం నీతి గలవాళ్ళు. రెండో రకం సుఖమిచ్చి సుఖపడ గలిగేవాళ్ళు. యీ రెండు రకాలూకూడా వాళ్ళ వాళ్ళ శరీర ప్రకృతులమీద ఆధారపడ్డ వాళ్ళూ సాంఘిక నీతులమీద ఆధారపడ్డ వాళ్ళే తప్ప స్వంతమైన వ్యక్తిత్వాలున్న వాళ్లు కారు!

సారీ! ఒక్కమాట! మీకే సతీమణి వుంటే మీరు ఆమెను గాక మరొకర్ని ప్రేమించ గలరా?

ప్రేమ కూడా స్వార్ధానికి అంకితమై నదే. సతీమణి తన దనుకున్న వాడె వడూ మరొకతెకు ప్రేమ యివ్వడు. సతీమణి వున్నవాడెవడితోనూ ఏపరాయి ఆడదీ ప్రేమ ఆశించిపోదుకూడా! అవి కేవలం పరస్పరావసరాలూ—పరస్పర మైన శారీరక ఆర్ధిక బలహీనతలూ మాత్రమే!

కె. తిరుపయ్య, ఇల్లెందు

మీకు యింతవరకు నచ్చిన అభిమాన నటుడు?

రామకృష్ణ! ఎప్పుడూ ఎక్కడా బాధ పెట్టలేదు!

మీకు నచ్చిన సినిమా?


సి. ఐ. డి. రాజు. కధ నాకు అర్ధం కాలేదు గనుక!

ఉత్తమ అభిమాన నటి?

కృష్ణకుమారి. ఎంతటి నటి కాకుంటే అంత దెబ్బ తియ్యగలదు చెప్పండి!

ఉత్తమ సంగీత దర్శకుడు?

రాజన్ నాగేంద్రలు! సినిమాలు చూడా లన్న యావ లేకుండా చేసి రక్షించారు విఠలాచార్య చిత్రాల్లో!



పాడు నీళ్ళు! పాడు రాళ్ళు! ఇలాటి సందర్భాల్లోనే అడ్డొస్తాయి సహజంగా. అక్కడక్కడ ఆడపిల్లలు యిలా కనిపిస్తారు. ఊరిస్తారు. కాస్త మోజుపడి పదిమందిని ప్రోగు చేస్తారు! ఇందులో ఒకామె. భొమ్మ రెండో ఆమె భొరుసు!



విరిసి పెళుసెక్కిన తామర పువ్వంతవుంది ముఖం. అందులో విషాదమేదో భూగోళమంత కనిపిస్తోంది! శ్రీ సి. ఎస్. రాజు పూర్తిచేసిన "పవిత్ర హృదయాలు"లో ఒక హృదయమిది!

ఉత్తమ దర్శకుడు?

అందరూ ఉత్తమ దర్శకులే—కాపీ చిత్రాలు దొరికినంతకాలం!!

ఉత్తమ నిర్మాత?

ఎస్. భావనారాయణ. సినిమా ఫెయిల్ అయినా మనతో మాట్లాడడు. సక్సెస్ అయినా మనతో మాట్లాడడు. శ్రమ లేదు!

మీకు ఏ పువ్వు యిష్టం?

సగం సగం విరిసిన పువ్వు-ఏ పువ్వైనా సరే, తర్వాత సంగతి నేను చూసుకో గలను!

కె. శ్రీనివాసరావు, చీపురుపల్లి

బెండకాయలో తెమడ (జిగురు) ఎందుకు సృష్టించినట్టు?

మీలో కరువైతే భర్తీ చేసేందుకు. నిజం చెబుతున్నాను బాగా తినండి. సెక్స్‌లో అదో భాగం!

కె. అచ్యుతరామరెడ్డి, కవిటం

మద్రాసులో యీ మధ్య మీ మంజులను చూశాను. మీరన్నంత గొప్పగా లేదు. ఏమంటారు?

చేత గాకపోతే సరి! ఎవర్నిచూసి ఆమె అనుకున్నారో! రెండువేలు యిచ్చి తారను తెచ్చుకోగలవాళ్ళే—యాభై యిచ్చి ఆమె కోసం అగచాట్లు పడుతూ వుంటారు మా నిర్మాతల్లో చాలామంది! ఆ వూపు కేవలం ఆమె సొత్తు!

వి. కె. హరనాధ్-ఉట్నూరు.

కాగడాలో అదృష్ట జాతకుణ్ణి గురించి కామెంట్స్‌లేవు. రివ్యూలేదు. ఎందుచేత?

కొన్ని కొన్ని సబ్జక్సు టచ్ చేస్తే మన అదృష్టం పోవచ్చు. సెంటిమెంటువల్ల వదిలేశాను!

కె. ఎస్. రావు, రాజోలు.

భానుమతి కూడా విజయలలితలా జీన్స్ వేసుకుని రౌడిరాణీలాటి చిత్రాల్లో నటిస్తే చూడాలని వుంది. వీలౌతుందా?

భానుమతిని అలాచూస్తే ముందుగా సెట్స్‌లోనే నీరౌతాడు నిర్మాత. తర్వాత థియేటర్స్‌కు నిర్మాత ఖర్చుతోనే డెట్టాల్ టిన్స్ సప్లయ్ చెయ్యవలసి వస్తుంది. వెరసి ఆ చిత్రం పాతిక లక్షలు కలక్టు చేసినా నిర్మాతకు నాలుగు లక్షలు నష్టమే మిగులుతుంది! అందుచేత మీ ఆశ పెద్ద రిస్కు! భానుమతిని అలాటి డ్రెస్‌లో చూస్తే ముందు నేను మేటరు రాసుకోలేను. పత్రిక గోవిందా!! అది ఆలోచించండి!

శశిరేఖ-ఆదోని.

కాంచన సలీమా వగైరాలు నాకంటే అందంగా వుంటారా? ఎప్పుడూ వాళ్ళనే పొగుడుతారు?

చూస్తే చెప్పగలను. ముందెలా చెప్ప గలను చెప్పండి! రండి — కొల్తలివ్వండి ప్రతిభలో పాకం చూపించండి. తప్పకుండా మిమ్మల్నే మెచ్చుకుంటాను!

ఇంత డబ్బు సంపాదిస్తున్నారే! స్వంత ప్రెస్ కొనుక్కో కూడదూ?

యీ రోజుల్లో స్వంత ప్రెస్ పెద్ద తారను ఉంచుకోవడం లాంటిది. పడలేం ఆ కష్టం. ఎక్కడి డబ్బూ చాలదు యీ లేబర్ ట్రిబుల్స్‌లో! పరాయి ప్రెస్సే బెటరు నాలాటి వాళ్ళకి!

కె.యం.బి. పద్మలత-ఇల్లెందు.

మీకు ఆడవాళ్ళంటే ప్రేమా? అసహ్యమా?

చిచ్చినంత ప్రేమ. అసహ్యం దేనికి! పైనా క్రిందా తేనె లూరే ఆడవాళ్ళంటే మరీ ప్రేమ!

ఎడిటర్స్ మెయిల్

ఇందిరాగాంధీ పరిపాలన వుండేంతవరకూ మా ఆడవాళ్లదే పైచెయ్యి. ఏమంటారు?

కాని ఇందిరాగాంధీ క్రింద వున్నప్పుడే యీ బిడ్డలు పుట్టారు. అది మరచిపోతే ఎలా! ఎంత పదవిలో వున్నా ఆడది అవసరానికి క్రిందకు దిగాల్సిందే! ఏమంటారు పద్మలతగారూ!

కె. జి. శోభారాణి-యిల్లెందు.

మీరు మరీ ఒక్కొక్కసారి శృతిమించి రాగాన పడుతున్నట్టు జవాబులిస్తారు. కారణం?

బలానికి నిదర్శనం మూలుగు. మూలుగు పుట్టిందంటే మగవాడు ధన్యుడు. ఆలాగే శృతిమించి రాగాన పడుతున్నానని మీరనుకోగగలినంత వరకే నేను పైనుంటాను. ఇంతేనా అని మీరనుకునే రోజు వస్తే నేనుండను. ఏమంటారు!

శర్మగారూ! మీకు అబద్ధం ఆడడం వచ్చా? ఒక అబద్ధం వినాలని వుంది. చెబుతారా?

మీ ప్రశ్నలు చదివాక మీ రూపు వూహించుకుని మిమ్మల్ని ప్రేమిస్తున్నాను. ఉడ్‌లాండ్స్‌లో నా కొకరూము వుంది. మద్రాసు కొస్తే ఒక్కసారి మిమ్మల్ని ప్రేమించాలని వుంది! ఇది పచ్చి నిజం!!

రోజుకో రుచి చూసే ఆడదాన్ని బ్రతకనియ్యకూడదు. మా వూరిలో అలాటి ఆమె ఒకామె వుంది. ఏం చేయమంటారు?

మద్రాసు తీసుకురండి సినిమాల్లో చేరుస్తానని. మీరూ ఒకసారి చూడచ్చు. నీతులు మాకు రాయడానికే గదా! మీకేం పని వాటితో!!

షేక్ అహమ్మద్ ఆలీ-ఇల్లెందు-కాలరీస్.

సినిమా తారగా చేరాలంటే కావలసిన అర్హత లేమిటి?

బలమైన గుండ్రనితొడలూ, ఎత్తైన వక్షోజాలూ, అందుకు తగ్గ ఎత్తూ, భగవంతుడనుగ్రహిస్తే మంచి రంగూ, పైకితెచ్చే వాళ్లని కాదనలేని ఔదార్యం, పదే పదేతగిలే ఎదురుదెబ్బలకు తట్టుకోగల బలం, అందర్నీ నమ్మించగల నటనా యివన్నీ వుంటే వెంటనే బయలుదేరి రండి. ఇవే యిప్పటి సినిమాలకు కావలసిన అర్హతలు!

పద్మశ్రీ బిరుదుకు అర్థమేమిటి?

నాకు తెలిసేడిసిందా మీకు చెప్పడానికి! నలుగురూ చప్పట్లు కొడితే నేనూ కొట్టాను. అంతే!

ఎస్. ఎ. రహిమాన్-ఇల్లెందు.

మీరు కాంచనను అభిమానించుతుంటే మాకు చాలా బాధగా వుంది. ఆమెలో ఏముందని మీరంతగా అభిమానిస్తున్నారు?

అనేకసార్లు చెప్పాను — రంగు పొడుగు అని! అదీగాక నాగేశ్వర్రావు కాంబినేషన్ తారలందరికీ వున్న సీటు కూడా వుందామెకు. స్త్రీత్వానికి అంతకంటె ఘనత మరేముంది గనుక!

విజయనిర్మల రాజశ్రీలలో ఎవరు అందగత్తె?

నా దృష్టిలో రాజశ్రీ చాలా అందగత్తె. పిటపిటలున్నది. చిన్నపిల్ల. విజయనిర్మల అందాల్ని నేను పొగడకూడదు. పొగడబోను. ఆమె నా మిత్రుడి అర్ధాంగి!

వాణిశ్రీ మన తెలుగు ఫిలిం పరిశ్రమకే గర్వకారణం. ఏమంటారు?

పూలోంకిసేజ్‌కి ముందు అంజలీదేవినీ బంగారుతల్లికి ముందు జముననూ అలా ఎత్తేసిన వాళ్లమే మనం. ఏం లాభం—ఎవరిస్తున్నారిప్పుడు వాళ్లకి పిక్చర్లు! వాణిశ్రీని కూడా మన పరిశ్రమా హీరోలూ ఒక సుముహూర్తంలో ముసలిదనే రోజు రాకపోదు! కొన్నాళ్ళు చూడండి—మన గర్వానికి మనమే తలవంచుకోవలసి వస్తుంది!

శోభన్‌బాబుకు మీ మీద కోపమట? ఏమన్నారు మీరు?

రామాలయంలో అద్భుతంగా నటించాడన్నాను. అంతే!

కె. ఆర్. రజియా-ఇల్లెందు.

ఆడవాళ్ల మనస్సు సముద్రం లాంటిది. మరి మగవాళ్ల మనస్సు?

అలా అని ఎవరు చెప్పారు. శుద్ధ పొరపాటు. ఆడవాళ్ల మనస్సు సాధారణంగా పిచిగ్గూడంత. తక్కింది మహాసముద్రమే! కాదనను! సముద్రమంత వుండేది మగవాడి మనస్సే!

మీరు సినిమావాళ్లలో ఎవరితో ఎక్కువ సన్నిహితంగా వుంటారు?

రాజసులోచన తోటీ—రాజశ్రీ తోటీ. పదేళ్ల క్రితం నన్నువాళ్ళు ఎలాట్రీట్ చేసుకున్నారో యీనాడూ అలాగే ట్రీట్ చేసుకుంటారు. సైజుల్లో తేడా తప్పితే చెప్పుకోదగ్గ సుందరాంగులు!

నా అందాల అభిమాన కాగడా సర్క్యులేషన్ ఎంత?

అందం అభిమానం వున్నప్పుడు సర్కు-



అంతటి అందగత్తె ఎందుకంతగా మోకరిల్లి చేతులు జోడించవలసి వచ్చిందో! బహుశా ఆ అందమే అందుకు కారణం అయివుండచ్చు! జగ్గయ్యకూ జమునకూ మధ్య ఏర్పడ్డ యీ ఘట్టానికి కారణం ఏమిటో "రామాలయం" చిత్రంలో మాత్రమే చూడగలరు ప్రేక్షకులు! అన్నపూర్ణా సంస్థను తలపుకు తెస్తారు యీ చిత్రంతో రామవిజేతా సోదరులు!

లేషన్ సంగతెందుకు! దొరికినప్పుడను భవించడంతో తృప్తి పడలేరూ! నాకు లేని తపన మీ కనవసరం!!

ఒక అందాల సుందరి పై నుంచి వూడి క్రింద మీ ఎదుటబడితే ఏం చేస్తారు శర్మగారూ?

అప్పటికే మరో అందాల సుందరి ఎవరూ నా క్రింద లేకపోతే రెండు మెలికలు త్రిప్పి ముందునుంచునివెనక నుంచి తన్ని క్రింద పడేస్తాను!....ఏం చాలా క్రూడ్‌గా వుంది మన రొమేన్స్ అనుకుంటున్నారా! యీ మధ్య ఒక రొమేన్స్ ఘట్టంలో ఒక సెట్‌లో చెప్పాను యిద్ద రార్టిస్టులకీ పద్ధతి. అద్భుతంగా వచ్చింది సీను! అదిరిపోయింది హీరోయిను!!

కె. జలంధర్—ఇల్లెందు.

ఆడది అబలా? నిజం చెప్పండి?

నిజంగా అబలే. లేకపోతే మీమీద తనుసవారీ చేసేది! కడుపు మీకేవచ్చేది!

వి. ఆర్. శేఖర్—చేబ్రోలు.

కాగడాకు కాగితం కరువు తీరినట్లేనా?

మహారాజులా! ఇంకొకళ్ళకి సప్లైయ్ చెయ్యగల నిప్పుడు—.అంత ఔదార్యం లేదుగాని!

ఇబ్రహీంబాషా—విజయవాడ.

ప్రేమకు క్లైయ్‌మాక్స బాత్‌రూమ్ అన్నారు మీరు ఒక జవాబుగా. మరి జీవితానికిక్లైయ్‌మాక్స్?

అతి మంచితనం!

ఆర్. గోవర్ధన్—కాచీగూడా.

మీరంతగా ఆకాశాని కెత్తిన మోసగాళ్ళకు మోసగాడు పరమచెత్తగా వుంది.దమ్ముంటే జవాబివ్వండి?

లోగడ నేను జవాబిచ్చినట్టుగా (విడుదలకు ముందు) ఆ చిత్రం సుమారు 15 లక్షలు వసూలు చెయ్యబోతున్నది. కృష్ణకు మూడు నాలుగు లక్షలు మిగులుతుంది అడ్డంగా. నేనే కాదు—అంతమంది ప్రేక్షకులూ శ్రీ దుక్కిపాటి మధుసూదనరావు శ్రీ ఆదుర్తి శ్రీ నాగేశ్వర్రావు శ్రీ రామారావు శ్రీ డూండీ వగైరా లెందరో మెచ్చిన చిత్రం మీకు చెత్తగా వుందంటే అది మీ ఖర్మ! అఫ్‌కోర్స్—లోపాలు చాలా వుండచ్చు—కాదనను. కాని ద్వేషంతో చూస్తే ప్రతీదీ పరమచెత్తగానే కనుపిస్తుంది. అది కాదనలేరుగా!! యీ మాత్రం జవాబులకు దమ్మొకటి కావాలా గురూ!

Edited and Published by K. Kameswara Sarma at No. 13, Sivaji St., Madras-17, and Printed by B. V. Narasimha Rao, at Sri Krishna Chitra Printers, 7, Nageswara Rao Road, Madras-17.

అందమైన ముఖం కాదు అదృష్టం కూడా కావాలి

"నా పిక్చర్లోకి ఒక కొత్తమ్మాయి కావాలి. చాలా మంచి పాత్ర. ఎవరేనా వున్నారా మీ దృష్టిలో?"—ఇది యీరోజు ప్రతి నిర్మాతా కనిపించిన పత్రికలవాళ్ళని అడిగే ప్రశ్న. పరిశ్రమల్లో హీరోయిన్స్ వొత్తిడి ఎక్కువై పోయింది. వాణిశ్రీ కాంచన జయలలిత వగైరాలు రెస్టలెస్‌గా పనిచేస్తున్నారు. కొత్త పిక్చర్లు ఒప్పుకో గల అవకాశం లేదిప్పుడు వాళ్ళకి. హీరోయిన్ లేకుండా ఎవడూ పిక్చరు తియ్యలేడు. కనుక నిర్మాతలు గాలిస్తున్నారు. "ఒక్క మంచి ముఖమూ కనిపించడం లేదు" అంటున్నారు దిగాలుపడి. నిజానికి మద్రాసు పరిశ్రమలోనే వున్నాయి కావలసినన్ని పని కొచ్చే ముఖాలు. కాని వాళ్ళ దురదృష్టం కొద్దీ ఆతృతకొద్దీ మొదట్లో ఏ చిన్న వేషాలు దొరికితే ఆ చిన్న వేషాలు వేసేసి ఎక్స్ట్రాల జాబితాల్లో చేరిపోయారు. చేరి పోతున్నారు. "అమ్మాయీ! తొందర పడకు" అని చెప్పేవాళ్లు దొరకరు వాళ్ళకి మొదట్లో. "ఏది దొరికితే అది వేసెయ్యాలి. లేకపోతే మరీ వెనకబడి పోతావ్" అని చెప్పేవాళ్ళే తారసపడతారు. నిజమే అనుకుంటారు పాపం వాళ్ళు. అలా రెండు మూడు చిత్రాల్లో చిన్నచిన్న 'వేషాలువేసే శాక అస్మదాదు లెవరైనా ఏ పెద్ద నిర్మాతకో ఏ పెద్ద పాత్రకో పరిచయంచేసినా ప్రయోజనం వుండదు. "ఆ పిల్ల ఫలానా ఫలానా చిత్రాల్లో చిన్నచిన్న వేషాలు వేసేసిందట. అబ్బే! అలాటి పిల్లలు కాదండీ మనకు కావలసింది. హీరోయిన్‌కు పని కొచ్చే దాన్ని చూపించండి" అంటారు పెద్దవాళ్ళు! చిన్న వేషాల్లో స్థిరపడిపోయిన వాణిశ్రీని మరపురాని కథతో దూండీ హీరోయిన్ను చేశాడు. ప్రతి నిర్మాతా అలా ప్రయత్నిస్తే ప్రతి సంస్థకూ ఒక కొత్త హీరోయిను దొరుకుతుంది యీ పరిశ్రమ లోనే. మొన్న ఒక సెట్‌లో పదిమంది ఆడపిల్లలు కనిపించారు చిన్న వేషాల్లో. అందులో ఒక అమ్మాయి ఎంతో బాగుంది. హీరోయిన్ లక్షణాలన్నీ ఉట్టి పడు తున్నాయి. నిర్మాతను పిల్చి అడిగాడు కాగడాశర్మ ఎవరా అమ్మాయి అని. కాగడా శర్మ సెట్‌లోంచి వచ్చేస్తూ ఆ నిర్మాతను పిల్చి ఆ అమ్మాయిని రేపు ఒకసారి వెళ్ళి అన్నపూర్ణా మధుసూదనిరావుగార్ని కలవ మనండి. నేను పంపించానని చెప్పమనండి అని చెప్పి వెళ్ళిపోయాడు. "ఒక సెట్‌లో ఒక అమ్మాయిని చూశాను. రేపు మిమ్మల్ని కలుస్తుంది చూడండి" అని శర్మ శ్రీ మధుసూదనరావుగార్కి కూడా చెప్పాడు ఫోన్ చేసి. ఒక ముఖ్య పాత్రకు ఒక కొత్తమ్మాయిని వెయ్యడానికి అప్పుడు ప్రయత్నిస్తున్నారు ఆయన. ఆయన రెండు రోజులు ఎదురుచూశారు నేచెప్పిన అమ్మాయి రాక కోసం. ఆ అమ్మాయి వెళ్ళలేదు. మూడో రోజున గత్యంతరం లేక కొత్త పిల్ల లభించక ఆయన వెన్నరాడై నిర్మల్ని పిల్చి బుక్ చేశారు ఆ పాత్రకు. వెన్నరాడై నిర్మల బుక్ అయి మెట్లు దిగి వెడుతోంది. కాగడాశర్మ చెప్పిన పిల్ల మెట్లు ఎక్కి పైకి వచ్చింది. శ్రీ మధుసూదనరావు యీ కొత్తమ్మాయిని చూడగానే జరిగిపోయిన దానికి చాలా విచారించారు. యీ అమ్మాయి తప్పకుండా పైకి రాగల ముఖం అన్నారు. అలాగే ఓదార్చారు కూడా. అయిదు నిమిషాల తేడాలో అదృష్టాన్ని పోగొట్టుకుందా పిల్ల. దానా దీనా చెప్పొచ్చేదేమిటంటే మంచి ముఖాలేకాదు కావలసింది. ఆ ముఖాలకు అదృష్ట రేఖకూడా వుండాలి. లేకపోతే మంచి సంస్థలో మంచి కేర్టకరు

(తరువాయి 16 వ పేజీలో)

(5 వ పేజీ తరువాయి)

అర్థంగావటం లేదు. బంగ్లాదేశ్ ప్రసక్తి వచ్చింది గాబట్టే ముజీబ్‌ను గురించి జగ్గయ్యగారు చెప్పారు. ముజీబ్‌ను రక్షించమని జగ్గయ్యగారంటే ఆలీసబ్రీని, అట్టాను, నాగభూషణం పట్నాయక్‌ను, కానూ సన్యాల్‌ను ఉరితీయమని చెప్పినట్లు గాదు. ఈ విధంగా పెడఅర్థాలు తీసి వక్ర భాష్యం చెప్పడం మంచిది గాదు.

కాబట్టి ప్రస్తుతం భారత ప్రజలు బంగ్లాదేశ్‌ను గుర్తించమని ఆందోళన చేస్తుంటే ఆందోళనకు వెన్నుపోటు పొడిచే విధంగా తప్పుడు ప్రచారంతో ప్రజలను తప్పుత్రోవని పట్టించేటట్లు, విదేశాలలో మన ప్రభుత్వమును అభాసుపాలు చేయాలని చూసే శక్తులకు సహాయపడే విధంగా రచనలు చేయవద్దని రమణగారిని కోరుతున్నాను.

మైడియర్ రమణగారూ,
అరుణకాంతులకు అడ్డుగోడలు పెట్టకండి.

రాము-స్వర్ణ చీరాల ఒంగోలు



ఆ తెల్ల పువ్వుకన్నా ఆ పెద్ద కళ్ళకన్నా ముందుగా మనకళ్ళ నాకట్టుకునేవి ఆ నల్ల పువ్వులే. కారణం ఆ పువ్వులున్న స్థాన బలం అలాటిది! "కిలాడీ బుల్లోడు" లో పువ్వులతో పోటీ పడుతున్న చంద్రకళ!

(15వ పేజీ తరువాయి)

కాళ్ళ దాకావచ్చి పారిపోవడమేమిటి? తొందరపడి చిన్న వేషాలు వేసేసి నాశనమై పోతూవుంటారు కొందరు. తొందర పడక పోవడంవల్ల మంచి పాత్రల్ని పోగొట్టు కుంటూ వుంటారు కొందరు. అంతా ఒక తమాషా! ప్రతి జీవితం ఒక పెద్ద నాటకం!

ప్రొహిబిషన్ ఎత్తేసినందుకు హరనాథ్ కినుక!

ప్రొహిబిషన్ వున్నంత కాలమూ హరనాథ్‌ను ఏ ప్రభుత్వమూ పరిశ్రమా బాగు చెయ్యలేకపోయాయి. ఇంక యితను నటుడుకాదు గదా కనీసం మనిషౌతాడా అని సందేహించారు. ప్రొహిబిషన్ ఎత్తెయ్యడంతో హరనాథ్‌కు ప్రభుత్వం మీద చిరాకు కలిగింది. అందరూ మొదలు పెట్టిన తర్వాత తాగుడుకు విలువపోయిం దనుకున్నాడు. తన్ను నిన్నటిదాకా ఆడి పోసుకున్న వాళ్ళందరికీ బాటిల్స్ అప్ప జెప్పేసి తను స్వస్తిచెప్పాడు. హరనాథ్ బాగుంటే బాగుపడతానంటే అతడి కోసం ఏదైనా చేసేవాళ్ళూ ఎంతైనా పెట్టేవాళ్ళూ (డబ్బు) కొంతమంది వున్నారు. అలాటి ఆప్తమిత్రుల సహకారంతో స్వంతంగా కలరు సినిమా మొదలు పెడుతున్నాడు. కాజల్ హిందీ చిత్రకథ ఆధారంగా తెలుగు కథ నడుస్తుందట. యీ కథలో రెండు ముఖ్య పాత్రలున్నాయి. ఒకటి తను ధరిస్తూ రెండోది కృష్ణకు యిచ్చాడు. యీ చిత్రానికి పద్మనాభం దర్శకత్వం వహిస్తారట. ఒక ముఖ్యపాత్రకు బి. సరోజాదేవిని వేస్తానని హరనాథ్ అంటే గీతాంజలిని వెయ్యమని దర్శకుడు అన్నా డట. గీతాంజలిని మానుకుంటాడో సరోజా దేవిని ఒదులు కుంటాడో పద్మనాభం సంగతే మారుతుందో చెప్పలేంగాని పద్మ నాభం మాత్రం గీతాంజలిని యింకో డజను స్వంత చిత్రాల్లోనే వినియోగించు కుని మరింత పైకి తేవడం మంచిది. ఇల్లాలు ఫెయిల్ అయిన తర్వాత గీతాం జలి హీరోయిన్ అవుతుందా యింక అని అనుమానం వున్న వాళ్ళని ఎన్నటికీ కాదు అని నిరూపించాడు పద్మనాభం యింత కాలం. ఇది ఆమె హీరోయిన్ కావాలి అని ఆశించే వాళ్ళ బాధ తప్పితే తను హీరోయిన్ కావాలని ఆవిడే నాడు కృషి చేసింది గనుక! ఏది ఏమైనా కృష్ణలాగే యీ తియ్యనున్న కలరు చిత్రంతో హర నాథ్ కూడా నాలుగు లక్షలు సాధించు కోవాలని ఆ కాంక్షిస్తూ బాటిల్ రాకాసిని మళ్ళీ అనతి దూరంలోకి రానివ్వకుండా చూసుకోమని కోరుతున్నాము. హరనాథ్‌కీ మెదడు మొదట్నుంచీ వుండి వుంటే అసలీ యిండస్ట్రీ స్థితి యీనాటికి యిలా వుండేదే కాదు. వేరే రూపు తీసుకునేది!

ఏమంటుంది శ్రీమతి జమున!

నిప్పురవ్వలు

కాగడా పొరబాటుకు శోభన్ బాబు క్షమించాలి

రామవిజేతావారి "రామాలయం" అన్ని విధాలా అత్యుత్తమ చిత్రంగా తయా రైంది. యీ చిత్రంతో నిర్మాత ప్రభా కర్ దర్శకుడు బాబూరావులు కొంగ్రొత్త విజయ హారాల్ని ధరిస్తారు. యీ విషయం కాగడా గత సంచికలోనే ప్రస్తావించాం. జగ్గయ్య జమున విజయనిర్మలలు అని తరంగా నటించారనీ శోభన్‌బాబు యీ చిత్రంలో మణిపూసగా భాసించాడనీ ఉజ్వల భవిష్యత్తును (నటుడుగా) నిరూ పించుకున్నాడనీ అభినందించాం. శోభన్ బాబు అంటే కాగడాకు పడదని యింత వరకూ ప్రేక్షకుల్లో (పాఠకుల్లో) కొంత మంది నమ్మకం. మా అభినందన చదివిన తర్వాత శోభన్ అభిమానులు శరపరం పరగా అభినందనలేఖల్ని కురిపించారు కాగడాకు. "మంచి కనిపిస్తే అభినందించ డానికి కాగడా వెనుకాడదు. అది మరో సారి నిరూపించుకున్నారు" అన్నారు పాఠ కులు. కాని ఆ అభినందన కాగడాలో వచ్చిందని వినగానే శోభన్‌బాబు చాలా బాధపడి పోయాడట. "ఆయన (కాగడా శర్మ) రోజు కోలా రాస్తాడు. నేనేమీ ఆనందించవలసి లేదు" అన్నాడట. నేను యివేవీ కేర్ చెయ్యనన్న పోజు పెట్టాడట. శోభన్‌బాబు ఆనందిస్తాడన్న ఉద్దేశంతో ఆ మాట చెప్పినవాళ్ళు అతడి సమాధానా నికి తెల్లపోయి "మీదే పొరబాటు సార్" అన్నారు శర్మ దగ్గరకువచ్చి. అయినా సరే—శోభన్ ఆ చిత్రంలో చాలా బాగా చేశాడు అన్నది యదార్థం. యీ మాట యింత గట్టిగా మరోసారి అన్నందుకు మరింత కష్టం శోభన్‌బాబుకు కలగవచ్చు. ఏం చేస్తాం క్షంతవ్యులం! అతడు పాడు చేసిన చిత్రం మరొకటి మనం చూసేంత వరకూ యీ నిజం మాట్లాడక తప్పదు మరి!!

రాజసులోచన పచ్చి పదహారేళ్ళ పడుచు పిల్ల! ఎలా నమ్మేది?

"ఏమండీ బాగున్నారా బ్రతికున్నారా దేశంలో వున్నారా!" అంది శ్రీమతి రాజ సులోచన వై. వి. రావు తీస్తున్న కలరు పిక్చరు సెట్‌లో ఎదురొచ్చి కాగడాశర్మను. మోసగాళ్ళకు మోసగాడు చిత్రంలో రాజ సులోచన నాట్యం ప్రజల్ని పరిశ్రమను కూడా విభ్రాంతుల్ని చేసింది. అది చూసిన ప్రతి నిర్మాత దృష్టి యిప్పుడావిడ మీదే వుంది. దాదాపు అరడజను చిత్రాల్లో యిప్పుడు ప్రధాన పాత్రలు నిర్వహి స్తోంది. మరో నాలుగైదు ఆమోదించ బోతోంది. ఇంట్లో బిడ్డల్ని చూసుకుందుకు కూడా వ్యవధి లేకుండా బిజీలో పడి పోయింది. మోసగాళ్ళకు మోసగాడులో (చాలాకాలం తర్వాత) ఆ డాన్స్‌కు తనను బుక్‌చేసిన కృష్ణకు చేయించినకాగడాకూ ఆవిడ కృతజ్ఞతలు చెప్పుకోవాలనుకుందట. కృష్ణ కనిపిస్తూనేవున్నా డామెకు సెట్స్‌లో. దాదాపు నాలుగు నెలల తరవాత తారస పడిన శర్మను చూడగానే ఆమెకొక ఆత్మీ యుణ్ణి చూసిన కృతజ్ఞతా భావం పెల్లుబికి బాగున్నారా బ్రతికున్నారా అంటూ విరుచుకు పడింది. ఎందరి కుంటాయి యీ పరిశ్ర మలో యిటువంటి విశ్వాసాలు? ఫలానా నిర్మాత నా వెంటబడి వెదకి వేటాడి విపి గించి బుక్‌చేశాడనీ, ఫలానా ఆఫీస్‌బోయ్ కారణంగా నేను హీరో అయాననీ అబద్ధపు ఆత్మ కథలు కుప్పతెప్పలుగా వస్తున్న యీ రోజుల్లో కూడా రాజసులోచన కొంచె మైనా మారకపోవడం బాగుండ లేదు. చూసీ చూడనట్టు వుంటే చాలదూ? కృతజ్ఞత ఒకటిటపైగా!! "ఏదో చెయ్యగలిగింది చేశాం.మీరు ఒకనాటి ప్రముఖతారలు. మీకు మేమెంత వాళ్ళం చెయ్యడానికి" అన్నాడు శర్మ. "మరి కనిపించడం లేదెందుచేత?" అందావిడ. "ఏదో చేశాం గదా అని అస్త మానూ కనిపిస్తే కృష్ణకుమారిలాగే మీరూ బ్లాక్‌మైలర్ అనే రోజు రావచ్చు. అందు చేత అప్పట్నుంచీ జాగ్రత్తగానే వుంటు న్నాను" అనడంతో ఫక్కున నవ్వింది పగలబడి. చిత్రమేమిటంటే వై. వి.రావ్ సెట్‌లో రాజసులోచన విష్ చేసినా వెంటనే గుర్తించడం సాధ్యం కాలేదు. ఎవరా అమ్మాయి అని ప్రక్కనున్న వాణ్ణి అడిగితే రాజసులోచన అన్నాడు. విస్తుబోయాను. పచ్చి పదహారేళ్ళ పిల్లలా తయారైతే ఎలా నమ్మేది రాజసులోచన అని!

ఇప్పుడేమంటుంది శ్రీమతి జమున?

'భారత్' పిక్చర్‌తో ఆ హీరోయిన్ బోట్ అయిపోయింది. 'మదరిండియా' తో నర్గీస్ ముసలిదై పోయింది. బంగారుతల్లి తర్వాత నీ ఫ్యూచర్ ఏమిటో యిప్పుడే ఆలోచించుకోమని చెప్పడం జరిగింది ఒక రోజున (బంగారుతల్లిగా ఒప్పుకోకముందు) శ్రీమతి జమునకు. పాత్రమీద అభిరుచితో చేస్తున్నాననీ ప్రజలు ఏ పాత్రకా పాత్రనూ ప్రతిభనే తీసుకుంటారు అనీ అలాటిభయా లేవీ తనకు లేవనీ సమాధానం చెప్పింది జమున. ఇటీవల బంగారుతల్లి విడుదలకు ముందుకూడా ఆ వాద ప్రతివాదాల్ని ఉద్దే శించే పబ్లిసిటీ ఆర్టికిల్స్ వ్రాసుకుంది జమున. ఎవరో అలా అన్నారనీ అయినా తాను భయపడలేదనీ వ్రాసుకుంది ఆ ఆర్టికిల్స్‌లో. ఆఅన్నది కాగడాశర్మ అనీ తన సమాధానం కూడా అతనికేననీ ఆమె నిర్వచించలేక పోయినా ఆవిడ ఎవర్ని ఉద్దేశించిఆమాటలు వ్రాసుకుందో కొందరు గ్రహించారు. బంగారుతల్లి జమునకు కిరీటం పెట్టలేదుయీ నాడు. ఏదో చేసింది అన్నారు గాని ఆహా అనలేదు ఎవరూ. పైగా ఆ చిత్రంతర్వాత పరిశ్రమలో టాక్ కూడా మారింది. ఒక ప్రముఖ నిర్మాత తన కథ చెప్పి కథా నాయకి పాత్రకు ఎవర్ని వెయ్యమంటారు

(తరువాయి 17వ పేజీలో)

మాటా-మంతీ

—మాగాపు రామన్

ఎస్. వరలక్ష్మికి బాలరాజు మొదటి చిత్రం. ఆమె తన సౌకర్యాన్ని బట్టి నిర్మాత సర్దుకోవాలని ఆనాడే పిడివాదం వేసి ఘంటసాల బలరామయ్యను తనయింటి చుట్టూ తిరిగేట్టు చేసుకున్నది—"బాలరాజు చాలాకాలం నిర్మాణంలో యుండుట అందుకు కారణం కావచ్చు. అటువంటి ఎస్. వరలక్ష్మి యీ రోజున మార్పు చెందుతోంది అనుకుంటే "తోటకూరైనాడైనా చెప్పవైతివిరా కొడకా" అన్న ఆర్యోక్తికి అర్థం లేకుండా పోతుంది కదూ!

* *

సినిమాతారలంతా ధర్మపన్నాలు చెప్పేవాళ్లే. తమదాకా వస్తే తప్పితే యితరులకు నీతులు చెప్పడంలో అందరూ ఉద్దండులే! సురేష్ ప్రొడక్షన్సువారు ఒకచిత్రం తీస్తారు. అందులో బేబీ డాలీ ఒక పాత్ర ధరించింది ఒక రోజు ఉదయమే ఆమెను ఆరు గంటలకు ముహూర్తం షాట్ యున్నదని తీసుకు వెళ్ళారు. రాత్రి 9.30 అయింది. ఆమెను యింటికి పంపాలనే ఆలోచన ఎవరికీ కలుగలేదు. ఆమెను యింటికి పంపియుండరనే విషయ మెరుగని నిర్మాత సెట్‌లో దేవికతో తీస్తున్న షాట్‌లను తదేక ధ్యానంతో చూస్తున్నాడు. నేను టెలిఫోన్ చేసాను. సరైన సమాధానం కూడా లేదు. ప్రొడక్షన్ మేనేజర్ బాపయ్య అలా నిర్దేశించియుంటాడు తన పరివారానికి. నేను స్టుడియోకు వెళ్లాను. బేబీ డాలీ మేకప్‌రూమ్‌లో నిద్రపోతూంది. ఆమెకు పని లేదు. కాని ఆమెను వేరుగా పంపితే ఒక ట్రిప్ కారు వెళ్ళిరావల్సి యుంటుంది. అందుకు గాను షూటింగ్ పూర్తి అయిపోయాక అందరితోబాటు పంపాలని ఆమె పని అయిపోయినా వుంచి వేసాడు ప్రొడక్షన్ మేనేజర్. అది చిన్న ఆర్టిస్టు కనుకా, దండించలేదు కనుకా, చలాయించలేరు కనుకా చేయగలిగాడు ఆ ప్రొడక్షన్ మేనేజర్. పెద్ద ఆర్టిస్టులకే అటువంటి సత్కారం జరిగితే ఏమైనా వుందా!

* *

జమున, ఎన్. టి. రామారావు, నాగేశ్వరరావు వంటి వాళ్లైతే ఒప్పుకుంటేనే చాలు ననుకునే నిర్మాత ఎంత డబ్బు అయినా ముందే యిచ్చేస్తాడు. సామాన్యులకు వేషం యివ్వడమే గగనం. డి. బి. నారాయణ యిపుడు నాగేశ్వరరావుతో చిత్రం తీయాలనుకున్నాడు. అందుకన్నీ సమాయత్తం చేసుకున్నాడు కూడా. నాగేశ్వరరావు దగ్గరకు వెళ్లేసరికి ఆయనముందే 50 వేలు యిమ్మన్నాడట. అంత మొత్తం అప్పుడే యివ్వగల దారుఢ్యం తనకు లేదన్నాడట నారాయణ. ఆ తరువాత చాలాకాలానికి కాని ఈ చిత్రం ఆయన ప్రారంభించలేకపోయాడు!

* *

విఠలాచారిగారు ఆర్టిస్టులతో కరాఖండీగా మాట్లాడుకుంటాడు ప్రతీ విషయంలోనూ. ఆయన కొంచెం పొదుపు పాటిస్తాడు. అటువంటి విఠలాచారికూడా పేదల బ్రతుకు నిర్మాణం ప్రారంభించాక కొన్ని పద్ధతులు మార్చుకోవలసి వచ్చింది. నాగేశ్వరావు నటించే చిత్రాలను నిర్మించేవారు కొంత భారీతనాన్ని కనబరుస్తారు. తిండివిషయంలో యితర విషయాల్లోనూ ఔదార్యం, వితరణ కనబరుస్తారు అందర్ని సమభావంతో చూడటంకూడా కానవస్తుంది. అందువల్ల ఆ పద్ధతుల ననుసరించే అందరూ మెలగుకుంటారు విఠలాచారికి కూడా తప్పదు కదా!

* *

రాజబాబు 18 చిత్రాలలో నటిస్తున్నాడు. విజయలలిత కూడా అన్ని చిత్రాలలో నటిస్తోంది. గుమ్మడి 15 చిత్రాలలో నటించగలడు. ఇలా ఎంతోమంది ఆర్టిస్టులతో ఫిలిం పరిశ్రమ సర్దుకుపోవలసివస్తూంది. కష్టమైనా నిష్టురమైనా ఈ సపోర్టింగ్ ఆర్టిస్టులే కావాలనుకుంటున్నారు తప్పితే కొత్తవారికి నిర్మాతలు అవకాశ మివ్వరు. యిచ్చినా వారిని కుక్కల్లా చూస్తారు.


తన ప్రక్కన నటించే కొత్త నటునికి గౌరవ మిచ్చే నటు లెంతమంది? తమలాగే సినిమా పరిశ్రమలో ప్రవేశం కోసం యాతనపడి వేషం సంపాదించినయువతిని సానుభూతితో చూచే స్త్రీ లెంతమంది?

సినిమాల్లో ప్రవేశం లభించాలంటే మానాన్ని కోల్పోనిదే సాధ్యం కాదనేవాదు యిప్పటికీ ప్రబలంగానే యున్నది. వాణిశ్రీ, విజయనిర్మల, భారతి, వంటి నటీమణులు ఈ స్థాయికి చేరుకునేలోగా ఎన్ని అగచాట్లకు లోనయి యుంటారో! ఈ రోజున వారికి అందరూ ఒదిగి యుంటారు. వారి చుట్టూ ప్రదక్షిణాలు చేస్తారు. వారి దయాధర్మ బిక్షంకోసం ప్రాధేయపడవచ్చు కూడా!

* *

(16 వ పేజీ తరువాయి)

అని ప్రశ్నించగా యీ పాత్రకు శ్రీమతి జమున తప్ప మరెవరూ లేరు అన్నాడు కాగడాశర్మ. నిజంకూడా అంతే. "ఇంకా జమున హీరోయిన్ ఏమిటండీ? చేతులూ అవీ జవజవలాడి పోలేదూ? ఏం టేస్టండి మీది?" అన్నాడు నవ్వుతూ నిర్మాత! ఇదీ బంగారుతల్లి తర్వాత నేడు పరిశ్రమలో జమున సాధించుకున్న మంచిపేరు! పాత్రల వైవిధ్యాన్ని బట్టీ ప్రతిభను బట్టీ ఆర్టిస్టును నిర్ణయించాలన్నదీ—జమున అన్ని అర్హతలూ గల అందచందాలున్నదన్నదీ యదార్థమే. అయితే ఎవరు అలా చూస్తున్నారు? ఎవరు అలాటి యదార్థ దృక్పథంతో ఆర్టిస్టుల్ని బుక్ చేస్తున్నారు అన్నదే ప్రశ్న! ఒక్కొక్క పాత్రతో ఒక్కొక్క ఆర్టిస్టు వెనుకబడిపోయిన ఘట్టాలెన్నో వున్నాయి మనకు. నాటి కన్నతల్లితో జి. వరలక్ష్మికి వచ్చిన రిజల్టే నేటి బంగారుతల్లితో జమునకూ వచ్చిందా అనిపిస్తోంది పరిస్థితి చూస్తుంటే! *



ఇంటికి ఎవరేనావస్తే దీపం చేత్తో పట్టుకొచ్చి మాట్లాడుతుంది ఉత్తమ స్త్రీ. ప్రభాకరరెడ్డికా విషయం తెలియక చీకట్లో వచ్చాడు. అంద రాడవాళ్ళూ చీకట్లో నిలబడరని ఆయనకు తెలియదు! ఏం చేస్తాం!! రామవిజేతావారి "రామాలయం"లో ఒక చక్కని సంఘటనలో శ్రీమతి జమున

ఈ రోజున సినిమాలో చేరాలని వచ్చే వారికి సౌతిండియా ఆర్టిస్ట్సు అసోసియేషన్ చేయగలిగిన దేమున్నది?

శివాజిగణేశన్ కాని, ఎన్. టి. రామారావు గాని, ఎస్వీ రంగారావుగానిఎవరైనా తాము తీసుకునే మొత్తం డబు ఎగ్రిమెంటులో ఉదహరిస్తున్నారా? వారికి తమ జులుం సాగుతూందని తమ చిత్తం వచ్చినంత డబ్బు అడుగుతున్నారు. దానిని ఏ విధంగా యివ్వాలో నిర్మాతకు తెలియజెబుతున్నారు. గుంజుతున్నారు. వారు నీతిమంతులెలా అవుతారు. న్యాయస్థులెలా అవుతారు? తమకు ప్రాబల్యం పెరిగేకొద్దీ వారు పారితోషికం పెంచుతూనే యున్నారు. వారిని నియోగించుకున్న నిర్మాత ఏ హీరోయిన్‌ను నియోగించాలి, ఏ సపోర్టింగ్ ఆర్టిస్టును పెట్టుకోవాలి, టెయిలర్ ఎవడు, మేకప్ మాన్ ఎవడు అన్నది కూడా వారే నిర్దేశిస్తున్నారు.

అటువంటివారు సౌతిండియా ఆర్టిస్ట్సు అసోసియేషన్ ద్వారా సాధించ గలిగింది ఏముంది? కంచే చేను మేసినట్లు నిర్మాతను తమ కబంధ హస్తాల్లో యిముడ్చుకుని ఏ స్వాతంత్ర్యము లేని వాజెమ్మగా చేసిన హీరోలు తోటి ఆర్టిస్టులు ఎలా మెలగకోవాలో చెప్పగల నీతిమంతులా యని ప్రశ్నిస్తున్నాను—

* *

జ్యోతిలక్ష్మి తోట సుబ్బారావుచిత్రంలో మొట్టమొదట నృత్యం చేసింది. ఈ రోజున జ్యోతిలక్ష్మి లేని చిత్రం లేదు. తోట సుబ్బారావు వ్యాపారంలో నష్టపోయి మూలధనం తిరిగి చేకూర్చుకుని చిత్ర నిర్మాణం కొనసాగించాలని ప్రయత్నాలు కొనసాగిస్తూనే యున్నాడు. ఆర్టిస్టుకు పోయే దేమీ లేదు. పోయేది నిర్మాత. బోర్ల పడేది నిర్మాత. అగచాట్లకు లోనయేది నిర్మాత. అందరూ ఆరగించాక ఆఖరుకు నిర్మాతకు తన మూలధనం లభిస్తుంది.

ఆర్టిస్టులకు నిర్మాతలయందు సానుభూతి యుండదు. అలాగని తోటి ఆర్టిస్టుల యందుకూడా యుండదు. యాచకో యాచకః శత్రుః అన్న నీతి వారిపట్లకూడా వర్తిస్తుంది.

అటువంటప్పుడు సౌతిండియా ఆర్టిస్ట్సు అసోసియేషన్ ఏదో పగలదీయ గలదని నమ్మకం పెట్టుకోవడ మేమిటి. శివాజిగణేశన్ ఈ మధ్య దానికి అధ్యక్షుడయాడట. ఆయన కామరాజనాడార్ పక్షాన జేరి తమిళనాడునంతా కాంగ్రెసు పరం చేయాలని చాలాదూరం ప్రయత్నించాడు. అరుపులకు గొంతుకూడా చెడిపోయింది. కాని ప్రయోజనం లేకుండా పోయింది. ఈ రోజున ఫిలిం పరిశ్రమలో పంచాయతీ పద్ధతిప్రవేశపెట్టడంకూడా అలాగే ఫెయిలయిపోతుంది.

(తరువాయి 18 వ పేజీలో)

రివ్యూ

లిక్కర్ బిజినెస్‌కు ప్రాఫిట్స్ తెచ్చే ప్రేమనగర్

ఎయిర్ హోస్టెస్ ఉద్యోగం చేస్తూ అవిటి వాడైన తండ్రినీ తల్లినీ అప్రయోజకుడైన అన్ననూ అతడి భార్యనూ పోషిస్తూ వుంటుంది కథా నాయకి లత— అంటే వాణిశ్రీ. మధువుకూ మదవతులకూ బానిస అయిపోయిన కథా నాయకుడు— అంటే నాగేశ్వర్రావు ఆమెకు విమానంలో తారస పడతాడు. వాణిశ్రీకి సానుభూతి లాటిదేదో ఏర్పడుతుంది. నాగేశ్వర్రావు కన్నేస్తాడు!

ఎయిర్ హోస్టస్ ఉద్యోగం ప్రమాదకరం కాగా ఆ ఉద్యోగం వదులుకుని వాణిశ్రీ మరో ఉద్యోగం కోసం తిన్నగా జమీందారైన కథా నాయకుణ్ణి కలుసుకుంటుంది. కథా నాయకుడు ఆమె విగ్రహానికి వెలయిస్తానంటాడు. ఆమె కేవలం ఉద్యోగమే చేస్తానంటుంది. సరే అని సెక్రటరీగా వుండమంటాడు కథా నాయకుడు. యీ సెక్రటరీ చాలా మంచిదని అభిమానిస్తుంది కథా నాయకుడి తల్లి— అంటే శాంతకుమారి కూడా! కథా నాయకుడికి ఒక అన్నగారుంటాడు—అంటే విలన్ సత్యనారాయణ. సత్యనారాయణ మంచివాడేమీ కాదుగాని—తాగుబోతుగా తయారై పోయినందుకు తమ్ముణ్ణి ఏవగించుకుంటూ వుంటాడు తల్లి దగ్గర. కథా నాయకుడి తల్లికి మాట యిచ్చి కథా నాయకి కథానాయకుడిచేత తాగుడు మానిపిస్తుంది. మందుకు బదులు దెబ్బ తగిలి కారుతున్న తన రక్తాన్ని తాగమంటుంది. అంతే! కథా నాయకుడు మంచి వాడై పోతాడు. తల్లి సంతోషిస్తుంధి. సత్యనారాయణ బాధపడతాడు! క్రమేపీ నాయకీ నాయకులు గనుకా 'లా' తప్పదు గనుకా పరస్పరం అందుకు చేరువగా నటిస్తారు. ప్రామిస్‌లు చేసుకుంటారు. ఒకచోట ఆ ఎగ్రిమెంటు ప్రకారం కౌగలించుకుంటారు కూడా. మంగళ సూత్రం కట్టకపోయినా భార్యాభర్తల క్రింద జమ! నాగేశ్వర్రావు వాణిశ్రీని పెళ్ళి చేసుకోవడం యిష్టంలేని అతడి తల్లీ అన్నగారూ ఒక కుట్రపన్ని దేవుడి హారం పోయిందనీ ఆవిడే దొంగిలించి వుంటుందనీ ఆరోపణ మోపుతారు. ఒకవైపు కథానాయకుడి అన్నగారు విచారణ జరుపుతుండగా మరోవైపు కథా నాయకి తల్లి ఆహారం తన యింట్లో పెట్లో దొరికిందని తెచ్చి యిస్తుంది. ఆహారం ఏమిటనీ ఎక్కడిదనీ ముందుగా కూతుర్ని అడిగి తెలుసుకుందుకు ట్రై చెయ్యదు సరిగదా అంతఃపురంలో జరిగేదంతా తెలిసినట్టుగా తెస్తుంది హారాన్ని- కూతుర్ని దెబ్బ తియ్యడానికా అన్నట్టు!! అలాటి తల్లుల్ని కష్టపడి కూలి పనిచేసి పోషిస్తున్న కూతుళ్ళకు అదే శాస్తి అనిపిస్తుంది ఆ సీను చూస్తే! సత్యనారాయణ కానున్న మరదల్ని—అంటే కథా నాయకిని నిండు దర్బారులో పళ్ళు రాలేలా కొడతాడు. నాగేశ్వర్రావు ఆ దృశ్యం చూసి కూడా—ఆమె పవిత్రత తెలిసి కూడా ఉద్రేకపడడు కధ పవిత్రంగా నడవాలనుకున్న కధకుడి ప్రయోజనం కోసం! రా-మనం పోదాం అని ఆమెను తీసుకుపోతాడు. కారెక్కబోయే ముందు తనూ అడుగుతాడు "ఎందు కిల్లాటి పని (దొంగతనం) చేశావని!" "నువ్వు కూడా అలాగే అడుగుతున్నావా? నేనేమిటో నీకు తెలియదా? నా మీద నీకు విశ్వాసం లేదా?" అని గోడు గోడున ఏడుస్తూ "నీకూ నీతో పెళ్ళికీ ఓ దండం" అన్నట్టుగా చెప్పేసి పారిపోతుంది. కథా నాయకి పాత్రను హైట్స్‌కు తీసుకుపోయిన సన్నివేశం—కథా నాయకుడి పాత్ర పరిధికి మించి పతనమైపోయిని సన్నివేశం యిదే! ఇక్కణ్నుంచే చచ్చింది అసలు కథా నాయకుడి పాత్ర!

తర్వాత ఆహారం ఎలాపోయిందో కుట్ర ఎలా జరిగిందో అన్నీ తెలుసుకున్నాక కథానాయకుడు వాణిశ్రీ యింటికి వెళ్ళి తన తప్పు తాను తెలుసుకున్నానని ప్రాధేయపడతాడు. ఆమె యిక చస్తే నీతో నాకు జోక్యంలేదు, మనిద్దరికీ శాశ్వతంగా "పచ్చి" అంటుంది. కథానాయకుడు సరాసరి యింటికొచ్చి దబాయిస్తాడు తల్లిని. "చిన్నప్పుడు నీ అల్పబుద్ధితో నన్ను కన్నతల్లిలా పెంచిన నా ఆయాను చంపావు. ఇప్పుడు నా జీవితాన్నే చంపావు" అన్నట్టు నిందిస్తాడు. ఇదంతా నిజమే. కథానాయకుడి తల్లి నిజంగా అంత చరిత్రగల పాత్ర మరి! మళ్ళీ తాగడం మొదలుపెట్టి వాణిశ్రీని మరచిపోవడానికి ట్రై చేస్తాడు కథానాయకుడు. కాని ఒకనా డామెకిచ్చిన మాట ప్రకారం తాగకూడదనుకుంటాడు. తాగుడు అలవాటైన వాడు అమాంతంగా తాగడం మానెయ్యడం మంచిదిగాదనీ, అదే అతడి అనారోగ్యానికి కారణమైందనీ, కాగా రోజూ ఎంతో కొంత తాగితీరాలనీ సలహా యిస్తాడు డాక్టర్ శ్రీ నాగయ్య! ఇది చాలా గొప్ప సందేశం బాగా తాగుడు అలవాటైపోయినవాళ్ళందరికీ! లిక్కర్ డీలర్లు రామానాయుడుకి శాశ్వతంగా ఋణపడి వుండాలి యీ సీనుతో! డాక్టరు కథానాయకుడికి చెప్పిన సలహా స్వయంగా విందిగనుకా అతడి ఆరోగ్యం బాగుండలేదుగనుకా కథానాయకి అతడిచేత తిరిగి తాగించడానికి సాధ్యమైనంత ప్రయత్నమూ చేస్తుంది. "ఒకప్పుడు నా మందును నీ రక్తంతో పోల్చావుగదా! ఇప్పుడు మళ్ళీ నన్ను తాగమంటున్నావు. అంత అల్పుణ్ణనుకున్నావా?" అన్నట్టు తృణీకరిస్తాడు కథానాయకుడు. కాగా ఆమె ప్రయత్నాలు నెరవేరలేదు. యీ ప్రయత్నాల ఘట్టం ప్రారంభం కాగానే వాణిశ్రీ పాత్ర చచ్చింది. ఔన్నత్యం నశించింది. ఏమి పాత్రరా బాబూ అనిపించింది. అంతా వేళాకోళమైపోయింది! తను అవివాహితగా వుండగా అతడు బాగుపడడనీ—తన పెళ్ళి అయిపోతే ఆతర్వాతైనా సుఖపడతాడనీ ఆశిస్తుంది కథా నాయకి. అంతే తప్ప నిజం తెలుసుకున్నానంటున్నాడే—మంచివాడే - చేసుకుందాం పోనీ అనుకోదు! కధానాయకి మరొకడితో పీటలమీద కూర్చోబోయేసమయానికి అంతరంగికంగా కలుసుకుని ఆశీర్వదించడానికి వస్తాడు కథానాయకుడు! ఆశీర్వదించి వెళ్ళిపోతాడు. యింకేమీ చెయ్యడు. కాని ఆ దృశ్యం చూసిన పెళ్ళివారు యీ పెళ్ళి మా కొద్దని అనుమానించి వెళ్ళిపోతారు. ఆశీర్వదించి యింటికి వెళ్ళిపోయిన కథా నాయకుడు—అంటే నాగేశ్వర్రావు విషం తాగి జీవితాన్ని ముగించుకుందాం అనుకుంటాడు. దేవదాసు మాదిరి ఒకటిరెండు పాటలూ అలాటి నటనా కనబర్చడానికి ఎంతైనా ప్రయత్నించాడు నాగేశ్వర్రావు ఆ యా ఘట్టాల్లో! పెళ్ళి చెడిపోయిన సమయానికి కథానాయకుడి తల్లి— అంటే ఆల్ రెడీ హంతకి—అక్కడికి వచ్చి కథానాయకికి అభయహస్తం యిస్తుంది. పెళ్ళికూతుర్ని తీసుకుని కథానాయకుడి దగ్గరకు తెస్తుంది. అప్పటికే అతడు విషం తాగేశాడు చచ్చిపోతున్నాడని మన్నికానేపు భయపెట్టడానికా అన్నట్టు! మనమే కాదు- కథానాయకీ భయపడుతుందినిష్కారణంగా చచ్చిపోతున్నాడే అని! ఆపరేషన్ సక్సెస్ అయి కథానాయకుడు బ్రతకడం - చివర్న చిన్న డ్యూయెట్టు — శుభం — అన్నీ మామూలే!

ఈ కథ సుఖాంతం చెయ్యకూడదుఅనే వాళ్ళూ వున్నారు. దుఃఖాంతం పనికిరాదు అనే వాళ్ళూ వున్నారు. ఎవరేమన్నా అసలు సుఖాంతానికి తగిన లీడ్ గాని దుఃఖాంతానికి తగిన లీడ్‌గాని, మొదట్నుంచీ లేవు. కధనం గాని — పాత్రలుగాని—అడు గడుగునా సూటిగా సహజంగా ఉదాత్తంగా కాకుండా రివర్స్‌లో నడిచాయి. ఏ సన్నివేశంచూసినా ఏ పాత్ర గమనం చూసినా అంతా కూడా గుఱ్ఱాన్ని బండికి ఎదురు కట్టినట్టే కనిపిస్తాయి! అందుకే కధ ఎక్కడ చూసినా చివరిదాకా అటూ జరగదు—యిటూ జరగదు. ఉన్న చోటే వుండి మన్ని ఏడిపించడానికి శుష్క ప్రయత్నాలు చేస్తూనే వుంటుంది! యీ కధను సహజంగా శాస్త్రోక్తంగా నడిపిస్తే మరో దేవదాసు అవుతుంది. సుఖాంతం చెయ్యడానికే అయితే అంత గందరగోళం అక్కర్లేదు!

పాత్రధారుల్లో వాణిశ్రీ పాత్ర కొంత ఎక్కువ బాగా నడిచి నందున ఆమె బాగా చేసింది. అనిపిస్తుంది. నాగేశ్వర్రావుపాత్ర చాలాచోట్ల రివర్స్‌లో సాగినందునా ధీరోదాత్తతగాని హీరోయిజం గాని కనుపించనందునా చాలావరకూ దెబ్బతింది. అఫ్ కోర్స్! బాగానే చేశాడు అనిపిస్తుందికూడా! ఎందుకో చెప్పలేం!!

రివర్స్‌లో నడిచే పాత్రలకు సంభాషణలు పొదగడంలో ఆత్రేయ నిజంగా పెద్ద కుస్తీ పట్టివుంటాడు. కనుక అతడేచిత్రానికి హీరో. మరో యిద్దరు హీరోలు కళా దర్శకుడూ ఛాయాగ్రహకుడూ. మహాదేవన్ కొన్ని పాటలు నిర్మాత అభీష్టం మేరకే కావచ్చు దసరాబుల్లోడును పోలిన పాటల్నే పసందుగా సమకూర్చాడు. ఆ పోలిక రాకపోతే బాగున్నాయి అనుకోవచ్చు. మొత్తం మీద టెక్నికల్‌గా రామానాయుడు ఘన విజయాన్ని సాధించినా తరచుగా ఆయన చిత్రాల్లో లోపించే సవ్యమైన కథా కధన స్వారస్యం యిందులోనూ లోపించిందనక తప్పదు! *

(17 వ పేజీ తరువాయి)

హైదరాబాద్ ఉద్యమం ముమ్మరంగా యున్న రోజుల్లో హైదరాబాద్‌లో నిర్మించే చిత్రాలలో నటించే వారికి మద్రాసులో ప్రముఖ హీరో నటించే చిత్రాలలో అవకాశం లేకుండా చేసేవారు. కొంతమంది అటువైపు కొంతమంది యిటువైపు మొగ్గక తప్పలేదు. కాని ఎస్వీరంగారావు, గుమ్మడి, పద్మనాభం, చంద్రికళ, వాణిశ్రీ, జయలలిత వంటి వారిని వదులుకుంటే యిహ నటీనటు లేరి? వందిమాగధులే మిగులుతారు. అందువల్ల పట్టుదల సడలించుకోవలసి వచ్చింది ఉత్తరోత్తరా. ఇప్పుడంతా కలగా పులగమైపోయింది.

* *

ఈ ఫిలిం పరిశ్రమ మీద ఏ కట్టుబాట్లూ పనిచెయ్యవు. ఫిలిం పరిశ్రమపై కట్టుబాట్లే పెట్టవలసివస్తే చిత్రాలు తీసేవారికి పర్మిట్లు యిచ్చే విధానం అమలులోకి రావాలి. ముందు అనాదిగా యుంటున్న నిర్మాత తరువాత అనుభవాన్ని బట్టి విభాగం చేసి పర్మిట్లు పంచి యివ్వాలి. అప్పుడు అయిన వాడూ కానివాడూ నిర్మాతగా రాడు. సంత బజారులా ప్రొడక్షన్ రంగం తయారు కాదు. అప్పుడు ఆర్టిష్టు అసోసియేషన్ సినీ టెక్నీషియన్సు అసోసియేషన్, సినీమ్యూజిషియన్సు అసోసియేషన్, స్టుడియోవర్కర్సు యూనియన్లు కలిసి కట్టుదిట్టాల నమలు జరిపి ఫిలిం పరిశ్రమ కూడా యితర పరిశ్రమల వలెనే సజీంగా వ్యాపారపద్ధతుల ననుసరించి వ్యవహరించేట్టు చేయవచ్చు. అంతవరకూ పులిస్తరాకులాగే ఫిలిం పరిశ్రమ వుంటుంది. తిండికోసం కుక్కల్లా అందరూ కాట్లాడుకోవలసిందే! *

(9 వ పేజీ తరువాయి)

జ: ఒక వ్యక్తికి సీజన్ టికెట్ సుమారు 7,000 రూపాయల దాకా అవుతుంది. ఇవి కేవలం ప్రయాణపు ఛార్జీలు మాత్రమే.

ప్ర: ప్రసిద్ధ విదేశీ గాయకులైన క్లిఫ్ రిచర్డ్ ఎల్విస్ ప్రెస్లీ మొదలగువార్ని కలుసుకునే సంకల్పమేమైనా వుందా?

జ: తప్పకుండా. పరస్పర అవగాహనకు అది ఎంతో అవసరం కూడా.

ప్ర: టెలివిజన్ కార్యక్రమాల్లో పాల్గొంటారా?

జ: అక్కడివారు ఏర్పాటుచేస్తే సంతోషం. అలా కాకపోతే స్వయంగా నేనే ఆ విషయంలో తప్పకుండా ప్రయత్నిస్తాను.

ప్ర: మీ ఈ పర్యటనకు పరిశ్రమ ఎంత వరకు సహకరిస్తున్నది?

జ: మన తెలుగు పరిశ్రమకు సంబంధించి మొత్తం ముప్పదిపైచిలుకు ఎస్టాబ్లిష్‌డ్ చిత్రనిర్మాణ సంస్థలున్నాయి. వారంతా డొనేషన్స్ వసూలు చేస్తున్నారు. ఇప్పటి వరకు సంతృప్తికరంగా సహాయం లభిస్తున్నది. నన్ను పెంచి పోషించిన పరిశ్రమ నా వున్నతి విషయంలో కూడా ఆసక్తి కనపరచడం నిజంగా నాకు ఎనలేని ఆనందాన్ని కల్గిస్తున్నది.

ప్ర: మరోలా భావించకపోతే వొక ప్రశ్న. మీకు ఈ డొనేషన్స్........?

జ: (ప్రశ్న పూర్తికాకముందే) మీ సందేహం అర్థమయింది. నేను వొక్కడిగా పోయి రావలనుకుంటే యీపాటికి ఎన్నో దేశాలు చుట్టొచ్చుండేవాణ్ణి. కానీ ప్రయోజనం? నేను వెళ్ళిన ప్రతిచోటా అక్కడివాళ్ళు నా పెర్ఫామెన్స్ ఆశిస్తారు. టాలెంటు ప్రదర్శించుకోవాలనే జిగీష ఆర్టిస్టుకూ వుంటుంది. అలాంటప్పుడు నా కంఠానికి అందమైన సొగసులుదిద్దే వాయిద్యాలు లేని నా పర్యటనకు అర్థమేమిటి? మరి అలా అని వారందరికీ నేనొక్కణ్ణే బాధ్యుణ్ణి కావడం నాకు మాత్రం భారం కాదా? ఈ విషయంలో పరిశ్రమ నన్నర్థం చేసికోవడం నా అదృష్టం.

"విష్ యూ ఆల్ సక్సెస్ యిన్ యువర్ ఎఫర్ట్స్!"

"థాంక్యూ!"

సన్మాన కార్యక్రమానంతరం ఘంటసాల బృందంవారు దాదాపు గంటన్నరసేపు వీనుల విందుగా లలిత సంగీత కచ్చేరి జరిపారు. ఈ శ్రవణానందకరమైన కార్యక్రమంలో పురుషులకన్నా కూడా ఆడవారే ఎక్కువ సంఖ్యలో పాల్గొనడం ఆనాటి ప్రత్యేక విశేషంగా చమత్కరించారు పురప్రముఖులు.

తదనంతరం జిల్లా మునిసిపల్ ఆఫీసు ఆవరణలో జిల్లాపరిషత్‌వారు ప్రత్యేక ఆహ్వానితులకు షడ్రసోపేతమైన విందు చేసారు. ఆకాశమంతా మబ్బులు పట్టివున్నా కూడా కార్యక్రమాలకే అవాంతరమూ లేకపోవడం నిజంగా విశేషం. మొత్తంమీద టాప్ టు బాటమ్ కార్యక్రమనిర్వహణలో నెల్లూరు రెడ్ల రాజసం దర్పం మరోసారి వొళ్ళు విరుచుకుంది అనడంలో అతిశయోక్తి లేదేమో! *



విజయవాడ ఫిలిం ఛాంబర్‌లో తనకు జరిగిన సత్కారానికి జవాబిస్తున్న కృష్ణ. ఇటు విజయనిర్మలా అటు నాగభూషణం కూడా కనుపిస్తారు యీ చిత్రంలో!

వార్తలు-విశేషాలు

"జాతకరత్న మిడతంభొట్లు"

రేఖా అండ్ మురళీ ఆర్ట్సు పతాకం క్రింద శ్రీ పద్మనాభం దర్శకత్వంలోతయారైన "జాతకరత్న మిడతంభొట్లు" చిత్రం ఈ అక్టోబరు 15 తేదీన విశాలాంధ్రలో విడుదల కాగలదు. కడుపుబ్బ నవ్వించే ఈ చిత్రంలో కాంతారావు ఎస్. వి. రంగారావు పద్మనాభం భరణికుమార్ గీతాంజలి రమాప్రభ ఛాయాదేవి లత మురళి బేబిరాణి బాలకృష్ణ రావికొండలరావు ప్రభృతులు నటించారు. సంగీతం కోదండపాణి నిర్మాత బి. పురుషోత్తం. ఇందులో మూడు పాటలకు సంబంధించిన సన్నివేశాలను కలర్‌లో చిత్రీకరించారు.


శ్రీ పద్మనాభం "దేవాంతకులు"

ఇంతవరకు కనీ వినీ ఎరుగని రీతిలో సరికొత్త పంథాలో కామెడీ క్రైమ్‌థ్రిల్లర్ చిత్రంగా "దేవాంతకులు" చిత్రాన్ని రేఖా అండ్ మురళీ ప్రొడక్షన్స్ పతాకం క్రింద రూపొందించుటకు నిర్మాత శ్రీ బి. పురుషోత్తం సర్వసన్నాహాలు చకచకా సాగిస్తున్నారు. పద్మనాభం రాజబాబు గీతాంజలి అంజలీదేవి మున్నగు తారలరతో ఈ అక్టోబరు మాసంలో సెట్‌మీది కెక్కనున్న ఈ "దేవాంతకులు" చిత్రానికి దర్శకుడు శ్రీ పద్మనాభం. రచయిత శ్రీ అప్పలాచార్య సంగీతం కోదండపాణి.

"చెల్లెలి కాపురం" పూర్తయింది

చెల్లెలిపై అన్నయ్యకు గల అనురాగాన్ని ఇతివృత్తంగా తీసుకొని శ్రీబాలయ్య రూపొందించిన కథ "చెల్లెలి కాపురం". అమృతా ఫిలింస్ వారు అతిత్వరలో విశాలాంధ్రంతటా విడుదల చేయనున్నారు. నల్లని వాడుగా భావకవిగా అమృత హృదయుడుగా శ్రీ శోభన్‌బాబు రాము పాత్రను అపూర్వంగా నటించిన ఈ చిత్రంలో రాధగా వాణిశ్రీ రాము చెల్లెలుగా మణిమాల శ్రీరామ్‌గా నాగభూషణం అల్లురామలింగయ్య కె. వి. చలం ఛాయాదేవి సత్యనారాయణ మీనాకుమారి సంధ్యారాణి మున్నగు తారలందరూ నటించారు.

శ్రీ ఎం. బాలయ్య సమర్పించు ఈ చిత్రానికి శ్రీ కె. విశ్వనాథ్ దర్శకత్వం వహించారు. శ్రీ గొల్లపూడి సంభాషణలు లిఖించారు. కె. వి. మహదేవన్ సంగీతం. ఛాయాగ్రహణం ఎస్. ఎస్. లాల్; నిర్మాతలు ఏ. సత్యనారాయణ, బి. కృష్ణస్వామి. చెల్లెలి కాపురం శ్రీ బాలయ్య అభిరుచిని తెలియజేస్తుందని అంటున్నారు అభిజ్ఞులు.



జ్యోతిలక్ష్మి బరువులు ఒక్కొక్క చిత్రంలో ఒక్కొక్క మాదిరిగా కనబడుతున్నాయి యీ మధ్య! "కిలాడీ బుల్లోడు"లో శోభన్‌బాబు మొయ్యలేనంత బరువు తూగుతోంది! కారణాలు మనం వూహించలేనివి!

KAGADA 25—9—71 R. N. 8223/57 Regd. No.M. 7567 60

కాగడా

వెళ్లిపో నాగేశ్వర్రావ్ వెళ్లిపో: అభిమాని గోడు
కుక్క చింపిన విస్తరి కాకూడదు మా. రామన్
బంగ్లాదేష్: జగ్గయ్య భావాలు: పాఠకుల దాడి
రాజసులోచన కృతజ్ఞత : కృష్ణకుమారికి సలహా
ఎన్నో కొత్త విశేషాలు : ప్రశ్నలు జవాబులు

